# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 85, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శనివారం -14 - జూన్ - 2025


## తప్పుడు ప్రచారం మానాలి

- 'తల్లికి వందనంలో రూ. 13 వేలు ఇచ్చి, రూ. 2 వేలు నా ఖాతాలో పడ్డాయన్న వైసీపీ నేతలకు తీవ్ర పరిణామాలు తప్పవు'
- నా ఖాతాలో పడినట్లు రుజువు చేయాలి, లేకుంటే క్షమాపణ చెప్పి ప్రకటన పసంహరించుకోవాలి
- అసత్య ఆరోపణలని గతంలో మాదిరి భరించేది లేదు
- నిరాధార ఆరోపణలు చేసేవారు మూల్యం చెల్లించుకోక తప్పదు
- ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్




'తల్లికి వందనంలో రూ. 13 వేలు ఇచ్చి రూ. 2 వేలు నా ఖాతాలో పడ్డాయన్న వైసీపీ నేతలకు తీవ్ర పరిణామాలు తప్పవు' అని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్. 'వైసీపీ ప్రచారం చేస్తున్నట్టుగా రూ. 2 వేలు నా ఖాతాలో పడినట్లు రుజువు చేయాలి, లేకుంటే క్షమాపణ చెప్పి ప్రకటన ఉపసంహరించుకోవాలి. అలా చేయకుంటే వారిపై చట్ట ప్రకారం ముందుకెళ్తా. అసత్య ఆరోపణలని గతంలో మాదిరి భరించేది లేదు. నిరాధార ఆరోపణలు చేసేవారు మూల్యం చెల్లించుకోక తప్పదు'. అని లోకేష్ వైసీపీ దుష్ప్రచార మూకల్ని హెచ్చరించారు.అటు, ఉపాధ్యాయుల బదిలీలు సోమవారం కల్లా పూర్తి చేస్తామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. 'అందరి ఆమోదంతో అద్భుతమైన సంస్కరణలు తీసుకువచ్చాం. 'ఆంధ్రా మోడల్ ఎడ్యుకేషన్' దేశంలో అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలువుతాం. ప్రజలందరూ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని - మిగతా 2 లో

## అన్నదాత సుఖీభవ

### డేట్ ఫిక్స్

- రైతుల అకౌంట్లలో రూ.7000 వేయడానికి డేట్ ఫిక్స్
- అన్నదాత సుఖీభవ పథకం అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన
- కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ 20వ విడతకు సంబధించిన నిధులను ఈనెల 20న విడుదల చేసేందుకు సిద్ధం
- అదే రోజున ఏపీ ప్రభుత్వం తొలి విడత అన్నదాత సుఖీభవ నిధులను (రూ.5వేలు) రైతుల ఖాతాల్లో జమ చేయనుంది




ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుతీరి ఏడాది పూర్తయింది.ఈ సమయంలో ఎన్నికల హామీల అమలుపైన వరుసగా నిర్ణయాలు తీసుకుంటుంది. తల్లికి వందనం పథకంను ప్రభుత్వం అమలు చేసింది అందుకు సంబంధించిన నిధుల విడుదలకు ఉత్తర్వులు జారీ చేసింది. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రైతులు ఎదురు చూస్తున్న అన్నదాత సుఖీభవ పథకంపై స్పష్టం వచ్చింది.అన్నదాత సుఖీభవ పథకం అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఈనెల 20వ తేదీనుంచి అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేద రైతు కుటుంబాలకు ఏడాదికి - మిగతా 2 లో

## కుమారుడి అడ్మిషన్ కోసం పటాన్‌చెరు వెళ్లిన పవన్ కల్యాణ్?



- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పటాన్‌చెరు పర్యటన
- ఇక్రిశాట్‌లోని ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్ సందర్శన
- కుమారుడి అడ్మిషన్ కోసమే వెళ్లినట్లు వార్తలు
- పాఠశాల సౌకర్యాలు, వివరాలపై ఆరా తీసిన పవన్

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ శుక్రవారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో పర్యటించారు. ఇక్కడ ఉన్న ప్రఖ్యాత ఇక్రిశాట్ క్యాంపస్‌లోని ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్ (ఐఎస్‌హెచ్)ను ఆయన సందర్శించడం చర్చనీయాంశంగా మారింది. తన కుమారుడు మార్క్ శంకర్ అడ్మిషన్ నిమిత్తమే పవన్ కల్యాణ్ ఈ - మిగతా 2 లో

## ఎయిర్ ఇండియా ఫ్లైట్ బ్లాక్ బాక్సు లభ్యం

- ప్రమాద కారణాలు తెలిసే అవకాశం!
- అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనలో బ్లాక్ బాక్సు లభ్యం
- బ్లాక్ బాక్సు విశ్లేషణ ప్రారంభించిన విమాన ప్రమాద దర్యాప్తు బృందం
- ప్రమాదం జరిగిన 27 గంటల తరువాత ఓ భవనం పైకప్పు పై బ్లాక్ బాక్స్ గుర్తింపు




గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో కుప్పకూలిన ఎయిర్ ఇండియా విమానానికి సంబంధించిన అత్యంత కీలకమైన బ్లాక్ బాక్సు లభ్యం అయ్యింది. ప్రమాదం జరిగిన 27 గంటల తరువాత ఈ బ్లాక్ బాక్స్‌ను ఓ భవనం పైకప్పు పై గుర్తించినట్లు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) తెలిపింది. విమాన ప్రమాద ఘటనపై ముమ్మర దర్యాప్తు జరుగుతోందని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన 40 మంది, సిబ్బంది పౌరవిమానయాన శాఖ బృందాలతో కలిసి పనిచేస్తున్నట్లు ఏఏఐబీ వెల్లడించింది.అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి సంబంధించిన దర్యాప్తులో ఈ బ్లాక్ బాక్స్ అత్యంత కీలకం. అందుకే ఇది దొరికిన వెంటనే విమాన ప్రమాద దర్యాప్తు బృందం ఈ బ్లాక్ బాక్స్ విశ్లేషణను ప్రారంభించింది.గురువారం - మిగతా 2 లో

## విమాన ప్రమాదంలో మృతుల గుర్తింపు కోసం డీఎన్ఏ టెస్ట్

- 72 గంటల తర్వాతే బంధువులకు అప్పగింత
- మృతదేహాలను గుర్తించడం కోసం బాధిత కుటుంబీకుల నుంచి డీఎన్ఏ నమూనాలు సేకరణ
- అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రి వద్ద మృతుల బంధువులు
- డీఎన్ఏ టెస్ట్ తర్వాతే తెలుస్తుందని ఆసుపత్రి వర్గాలు వెల్లడి
- ప్రస్తుతం 215 మంది బాధిత కుటుంబాలు తమను సంప్రదించారు



అహ్మదాబాద్‌లో విమానం కూలిన దుర్ఘటనలో మృతుల గుర్తింపు కోసం డీఎన్ఏ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇందు కోసం సివిల్ ఆసుపత్రిలో మృతుల కుటుం బీకుల నుంచి రక్త నమూనాలను సేకరి స్తున్నామని అహ్మదాబాద్ ఆరోగ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి ధనుంజయ్ ద్వివేది వెల్లడించారు. డీఎన్ఏ ప్రక్రియ పూర్తిచేసిన మృతదేహాలను బంధువులకు అప్పగి స్తున్నామని తెలిపారు.

**ఇప్పటి వరకు గుర్తించింది ఆరుగురినే!**

ఇప్పటివరకూ ఆరుగురి మృతదేహాల ముఖాలను గుర్తించి, వారి కుటుంబాలకు అప్పగించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ప్రస్తుతం 215 మంది బాధిత కుటుంబాలు తమను సంప్రదించారని, వారి నుంచి డీఎన్ఏ నమూనాలు సేకరిస్తున్నట్లు చిరాగ్ పోలీసు అధికారి గోసాయి వివరించారు. డీఎన్ఏ ప్రక్రియ పూర్తిచేసేందుకు దాదాపు 72 గంటల సమయం పడుతుందని ఆయన స్పష్టం చేశారు. మృతదేహాలను గుర్తించాక, శవపరీక్షలు నిర్వహించిన తర్వాత - మిగతా 2 లో

## పఠాన్‌కోట్‌లో వాయుసేన హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్

- ఎమర్జెన్సీగా ల్యాండ్ అయిన వాయుసేన అపాచీ హెలికాప్టర్
- సాంకేతిక సమస్య తలెత్తడంతోనే ల్యాండింగ్
- హాలెడ్ గ్రామంలోని ఖాళీ ప్రదేశంలో సురక్షితంగా దించిన పైలట్లు




## జూలై నాటికి సర్పంచ్ ఎన్నికలు !




- స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది
- లోకల్ బాడీ ఎన్నికలపై తాజాగా మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు

సర్పంచ్ ఎన్నికలను జూలైలో నిర్వహించబోతున్నామ, ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుంది

కొత్త, పాత నేతలు అనే భేదాభిప్రాయాలు లేకుండా అందరూ సమిష్టిగా పని చేయాలని పార్టీ శ్రేణులకు మంత్రి సీతక్క సూచన

## కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు

- ఈ నెల 16న విచారణకు రావాలి
- ఫార్ములా ఈ రేసు కేసులో ఈ నెల 16న విచారణకు రావాలని నోటీసులు
- రెండోసారి కేటీఆర్‌ను ఏసీబీ విచారించనుంది
- మరోవైపు ఈడీ సైతం ఈ వ్యవహారంలో దర్యాప్తు చేస్తోంది



మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ- కేసులో 16న ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఫార్ములా ఈ కేసులో రెండోసారి కేటీఆర్‌ను విచారించనుంది ఏసీబీ.ఫార్ములా ఈ- కేసులో గత నెల 28న విచారణకు హాజరు కావాలని మే 26న కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు నోటీసులు - మిగతా 2 లో

## కేటీఆర్‌కు నోటీసులు, అందాల పోటీలపై స్పందించిన హరీశ్ రావు




- ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యేనని తీవ్ర ఆరోపణ
- ద్రర్యాప్తు సంస్థలను సీఎం రేవంత్ రెడ్డి దుర్వినియోగం చేస్తున్నారని వ్యాఖ్య
- ఫార్ములా-ఈ తో రాష్ట్ర ప్రతిష్ఠ పెరిగిందని వెల్లడి
- కాంగ్రెస్ అందాల పోటీలతో పరువు తీసిందని వ్యాఖ్య

ఫార్ములా–ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులు జారీ చేయడంపై ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యేనని ఆయన - మిగతా 2 లో

## మొదటిపేజీ తరువాయి

# కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు

మొదటిపేజీ తరువాయి

జారీ చేశారు. అయితే, నెలాఖరులో అమెరికా, యూకే పర్యటన షెడ్యూల్ ఇప్పటికే ఖరారైనందున తిరిగి వచ్చిన తరువాత హాజరవుతానని, చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా విచారణకు సహకరిస్తానని కేటీఆర్ తెలిపారు. ఈ కేసులో గతంలోనే కేటీఆర్ సహా అప్పటి మున్సిపల్ శాఖ కార్యదర్శి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఏసీబీ విచారించింది. మరోవైపు ఈడీ సైతం ఈ వ్యవహారంలో దర్యాప్తు చేస్తోంది.సీఎం రేవంత్?కు కేటీఆర్ సవాల్ : ఏసీబీ నోటీసులపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఫార్ములా ఈ కేసులో ఈనెల16న ఏసీబీ విచారణకు సహకరిస్తానని, బాధ్యత గల పౌరుడిగా విచారణకు హాజరవుతానని తెలిపారు. పాలన చేతకాక ప్రజల దృష్టి మళ్లించే యత్నమని విమర్శించారు. ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్‌రెడ్డిను కూడా ఏసీబీ విచారిస్తోందని గుర్తు చేశారు. ఇద్దరం ఏసీబీ విచారణ ఎదుర్కొంటున్నామని, లై డిటెక్టర్ పరీక్షలకు తాను సిద్ధమని, మీరు సిద్ధమా? అని సవాల్ విసిరారు.జనవరిలో కేటీఆర్?ను విచారించిన ఏసీబీ : కారు రేసింగ్ కేసులో జనవరి 9న మాజీ మంత్రి కేటీఆర్ స్టేట్‌మెంట్‌ను ఏసీబీ అధికారులు రికార్డు చేశారు. కేటీఆర్ ఇచ్చిన సమాచారం, ఇతరుల విచారణలో వెలుగు చూసిన అంశాలను క్రోడీకరించి తుది దశ దర్యాప్తు చేపట్టారు. అందులో భాగంగానే కేటీఆర్?ను రెండో సారి విచేరించేందుకు నోటీసులు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ కార్ రేసు వ్యవహారంలో 55 కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగినట్లు ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ ఏసీబీ కేసులో ముగ్గురు పేర్లను ఎఫ్ఐఆర్?లో చేర్చింది. ఏ1గా మాజీమంత్రి కేటీఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ మాజీ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిలపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఏసీబీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.ఈ ఏడాది జనవరి 8న సీనియర్ ఐఏఎస్ అర్వింద్ కుమార్, జనవరి 9 మాజీమంత్రి కేటీఆర్, జనవరి 10న హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి, జనవరి 18న గ్రీన్‌కో ఏస్ నెక్స్ట్‌జెన్ ఎండీ చలమలశెట్టి అనిల్‌కుమార్?లను ఏసీబీ అధికారులు విచారణ చేశారు. ఫార్ములా ఈ ఆపరేషన్స్ సంస్థ ప్రతినిధులను, సీఈవోను జూమ్ మీటింగ్ ద్వారా వర్చువల్‌గా అధికారులు విచారణ చేసి సమాచారాన్ని సేకరించారు.ఫైనల్ చర్యలు చేపట్టే దిశగా : రెండోసారి విచారణలో కేటీఆర్?ను ప్రశ్నించే



అంశాలపై ఏసీబీ విస్తృత స్థాయి కసరత్తు చేస్తోంది. ఇప్పటి వరకు జరిగిన విచారణలో వెల్లడైన అంశాలు, వివిధ సంస్థలు, అధికారులు చెప్పిన అంశాలను క్రోడీకరించిన కొత్త ప్రశ్నలు రూపొందిస్తున్నారు. ఈ విచారణలో కేటీఆర్ చెప్పే అంశాలు, సమాధానాల ఆధారంగా మొత్తం కేసును ఓ కొలిక్కి తెచ్చేందుకు ఏసీబీ ప్రయత్నిస్తోంది. అందుకు అనుగుణంగానే ఫార్ములా ఈ కార్ రేసు ప్రతిపాదనలు, లండన్ కంపెనీతో సంప్రదింపులు, ఒప్పందాలు, చెల్లింపులకు సంబంధించిన పూర్తి పత్రాలను ఏసీబీ సేకరించింది.గతంలోనే ఈ కేసులో ఫిర్యాదుదారుడైన ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్, నిందితుడైన స్పెషల్ చీఫ్ సెక్రటరీ అర్వింద్‌కుమార్ ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఆధారంగా ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించారు. తర్వాత కేటీఆర్ చెప్పిన సమాధానాలపై కొందరిని క్రాస్ వెరిఫికేషన్ కూడా చేశారు. అసలు ఫార్ములా–ఈ కార్? రేసు నిర్వహణకు ఎవరు ప్రతిపాదనలు తీసుకువచ్చారు? కారు రేసింగ్ వల్ల ప్రయోజనం ఏంటి? అనే కోణంలో కేటీఆర్ నుంచి గతంలో వివరాలు సేకరించారు. అయితే ఆయన చెప్పిన కొన్ని అంశాలను మిగిలిన వారు తోసిపిచ్చినట్లు సమాచారం. వాటిపైనే ఇప్పుడు ఏసీబీ తుది విచారణ చేపట్టింది. కేసులో విభిన్న కోణాలు, ప్రశ్నలు అన్నింటికీ లాజికల్ కంక్ల్యూజన్ తీసుకొచ్చి ఫైనల్ చర్యలు చేపట్టే దిశగా ఏసీబీ విచారణ సాగుతోంది.

# విమాన ప్రమాదంలో మృతుల గుర్తింపు కోసం డీఎన్ఏ టెస్ట్



మొదటిపేజీ తరువాయి

కుటుంబాలకు అప్పగిస్తామని ఆయన చెప్పారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. గురువారం అహ్మదాబాద్ సమీపంలోని వైద్య కళాశాల వద్ద విమానం కుప్పకూలిన వెంటనే భారీ పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి విమానంలోని ప్రయాణికుల మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. విమానంలోని ప్రయాణికులతో పాటు, ఆసుపత్రిలోని ట్రైనీ వైద్యులు, వారి కుటుంబ సభ్యులు సహా ఇతరులు మరణించారు. ఇంకా చాలా మంది గాయపడ్డారు. ఈ నేపథ్యంలో మృతదేహాలను గుర్తించడం కోసం బాధిత కుటుంబీకుల నుంచి డీఎన్ఏ నమూనాలు సేకరిస్తున్నారు.

**ఒక్కొక్కరిది ఒక్కో దీనగాథ**

రషీద్ పటేల్ తన మేనల్లుడు కోసం వెతుకుతున్నారు. ఇందుకోసం అతని సోదరి రక్త నమూనాలు ఇచ్చింది. రక్త నివేదిక వచ్చిన తరువాత మృతుడి మృతదేహం ఇస్తామని వైద్యులు తెలిపారు. భరూచ్ ప్రాంతానికి చెందిన ఆ యువకుడి వయస్సు కేవలం 25 ఏళ్లు. పై చదువుల కోసం అతను లండన్ వెళ్తూ, తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడని రషీద్ పటేల్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పాయెల్ బెన్ నిన్న మధ్యాహ్నం నుంచి తన తల్లి సరళాబెన్, మేనకోడలి కోసం వెతుకుతున్నారు. విమానం కూలిన సమయంలో ఆమె వంట చేస్తూ ఉన్నారు. ఈ సమయంలోనే ఈ విషాధకర ఘటన గురించి పాయెల్‌కు తెలిసింది.ప్రకాశ్ భాయ్ తన అల్లుడి కోసం ఆసుపత్రి వద్ద వేచి ఉన్నారు. నిన్న మధ్యాహ్నం ప్రకాశ్ తన అల్లుడిని విమానాశ్రయంలో దింపి, తరువాత ఇంటికి చేరుకున్నాడు. ఇంటికి రాగానే విమానం కూలిపోయిందనే వార్త వచ్చింది. ఇప్పుడు ఆయన సివిల్ ఆసుపత్రిలో మృతుడి రక్త నమూనాలు ఇచ్చారు. తన అల్లుడు 10 ఏళ్లుగా లండన్‌లో నివసిస్తున్నాడని, నిన్న ఇండియా నుంచి మళ్లీ లండన్ వెళ్తుండగా ఈ ఘోర ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడని ప్రకాశ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.నాగ్‌పుర్‌కు చెందిన మనీశ్ కామ్‌దార్ తన కుమార్తె, మనవడు, కుమార్తె అత్తగారి కోసం ఆసుపత్రి వద్ద నిరీక్షిస్తున్నారు. ఆయన ఇమ్మిగ్రేషన్ అధికారులపై అవినీతి ఆరోపణలు చేశారు. నా మనవడు రుద్ర నాగ్‌పుర్‌లో జన్మించాడు. కానీ పాస్‌పోర్ట్‌లో అతను బ్రిటీష్ పౌరుడిగా నమోదు అయి ఉంది. దీనిని ఆసరాగా తీసుకుని ఇమ్మిగ్రేషన్ అధికారులు మా నుంచి 1000 పౌండ్లు లంచం తీసుకున్నారు. ఆ తరువాత వారిని విడిచిపెట్టారు. అయితే ఇమ్మిగ్రేషన్ అధికారులు చట్టబద్ధంగా వ్యవహరించి, రుద్రను ఆపి ఉంటే, నా మనవడు ఇప్పుడు బతికి ఉండేవాడు అని మనీశ్ కామ్‌దార్ ఆవేదన వ్యక్తం చేశారు.ఎయిర్ ఇండియా కూలిపోయిన ప్రదేశంలో ఒక కుటుంబం టీ షాపు నడుపుతోంది. ప్రమాద సమయంలో 15 ఏళ్ల బాలుడు ఆకాశ్ అక్కడే ఉన్నాడు. దీనితో అతను మంటల్లో చిక్కుకుని మరణించాడు. అతనిని కాపాడడానికి వెళ్లిన తల్లి కూడా మంటల్లో చిక్కుకుంది. ప్రస్తుతం ఆమె ఐసీయూలో చికిత్స పొందుతోంది.ఈ విధంగా ఎవరిని కదిలించినా, వారి నుంచి ఓ కన్నీటి కథ బయటపడుతోంది. అక్కడ వాతావరణం చాలా భయంకరంగా, విషాధకరంగా ఉంది.

# ఎయిర్ ఇండియా ఫ్లైట్ బ్లాక్ బాక్సు లభ్యం

మొదటిపేజీ తరువాయి

గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది సేపటికే ఓ మెడికల్ కాలేజ్ హాస్టల్‌పై కుప్పకూలిపోయింది. దీనితో విమానంలోని ప్రయాణికుల్లో ఒకరు తప్ప అందరూ మరణించారు. మరోవైపు మెడికల్ కాలేజ్?కు చెందిన కొందరు వైద్య విద్యార్థులు సహా ఇతరులు ప్రాణాలు కోల్పోయారు. అయితే ఈ ప్రమాదానికి గల కారణాలు ఇప్పటి వరకు తెలియరాలేదు. విమానంలో ఉండే బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని విశ్లేషిస్తేనే, ఈ ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు వీలుంటుంది.

బ్లాక్ బాక్స్ అంటే ఏమిటి?

ప్రతి కమర్షియల్ విమానంలో 2 బాక్స్‌లు ఉంటాయి. అందులో ఒకటి విమానం డేటాను రికార్డ్ చేస్తుంది. మరొకటి కాక్‌పిట్ వాయిస్‌ను రికార్డ్? చేస్తుంది. విమానాలకు ఏదైనా ప్రమాదం లేదా ముప్పు వాటిల్లినప్పుడు, అత్యవసర పరిస్థితిని తెలియజేస్తూ సహాయం కోసం 'మేడే మేడే' అంటూ సమీపంలోని ఏటీసీకి పైలట్ సందేశాన్ని పంపుతారు. ఈ సందేశంతోపాటు పైలట్ – కోపైలట్‌ల మాటలన్నీ డిజిటల్ ఫ్లైట్ డేటా రికార్డర్ (డీఎఫ్‌డీఆర్)లో రికార్డ్ అవుతాయి. ఈ డీఎఫ్‌డీఆర్‌నే సింపుల్?గా బ్లాక్‌బాక్స్ అని వ్యవహరిస్తారు.

మేడే కాల్ వచ్చాక ఏటీసీ ఏం చేస్తుంది?

అత్యవసరంగా విమాన ఇంజిన్ పనిచేయనప్పుడు, విమానం మంటల్లో చిక్కుకున్న సమయంలో, గాలిలో




ఏదైనా పక్షిలాంటిది ఢీకొన్న సమయంలో, హైజాక్ సమయంలో కూడా మేడే కాల్‌ను పైలట్లు ఏటీసీకి పంపుతారు. మేడే మెసేజ్ అందిన వెంటనే ఏటీసీ స్పందిస్తుంది. విమానానికి ఏదో అత్యవసర పరిస్థితి వచ్చిందని అర్థం చేసుకొని ఎయిర్ పోర్టు రన్ వేను క్లియర్ చేస్తుంది. సమీపంలోని అంబులెన్స్ సర్వీసులు, అగ్నిమాపక దళాలను అప్రమత్తం చేస్తుంది.

# జూలై నాటికి సర్పంచ్ ఎన్నికలు !



మొదటిపేజీ తరువాయి

స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది. ఈ క్రమంలోనే లోకల్ బాడీ ఎన్నికలపై తాజాగా మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సర్పంచ్ ఎన్నికలను జూలైలో నిర్వహించబోతున్నామని, ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుందని చెప్పారు. ఈ ఎన్నికల్లో అన్ని జీపీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవాలని, అందుకోసం పార్టీలో కొత్త, పాత నేతలు అనే భేదాభిప్రాయాలు లేకుండా అందరూ సమిష్టిగా పని చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.ఎన్నికల నిర్వహణ విషయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనతో భేటీ అయిన ఆయా జిల్లాల నేతలకు హింట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. జూలైలో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు అందుకు సిద్ధంగా ఉండాలని సూచించినట్లు ప్రచారం జరుగుతోంది. అందుకు అనుగుణంగా గత వారం నుంచి రాష్ట్ర మంత్రులు సైతం స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై ఫోకస్ పెట్టారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు తాము పాల్గొంటున్న సమావేశాల్లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల అంశాన్ని పదే పదే ప్రస్తావిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించినట్లుగానే లోకల్ బాడీ ఎన్నికల్లోనూ గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. మంత్రుల నోట ఎన్నికల అంశం ప్రస్తావన పెరుగుతుండటంతో ఏ క్షణంలోనేనా నోటిఫికేషన్ రాబోతున్నదనే చర్చ రాష్ట్ర రాజకీయ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. ఎన్నికల నిర్వహణ విషయంలో ప్రభుత్వ కసరత్తు సైతం స్పీడప్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అధికారులకు ఇప్పటికే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం సైతం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తోంది. పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితా, సిబ్బంది కొరత లేకుండా చూసేలా చర్యలు తీసుకుంటోంది.

## తప్పుడు ప్రచారం మానాలి లేదంటే

మొదటిపేజీ తరువాయి

విజ్ఞప్తి. తల్లికి వందనం అర్హులు ఎంత మంది ఉంటే అంత మందికీ లబ్ది చేకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గత ప్రభుత్వం 42 లక్షల మందికి మాత్రమే అమ్మ ఒడి ఇచ్చింది. కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు పథకాన్ని వర్తింప చేస్తున్నాం. అర్హులు ఇంకా ఉన్నా ఇస్తాం'. అని లోకేష్ తెలిపారు.గత ప్రభుత్వం కంటే రూ.3,405 కోట్లు అదనంగా తల్లికి వందనం నిధులు ఖర్చుచేస్తున్నామని చెప్పిన లోకేష్.. 'ఇప్పటి వరకూ 18.55 లక్షల మంది లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అయ్యాయి. 9,600 పాఠశాలల్లో ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు విధానం పెంచాం. గత ప్రభుత్వంలో కేవలం 1,200 పాఠశాలల్లో మాత్రమే ఈ విధానం అమలై%శీ%ది. సాంకేతిక సమస్యలతో నిధులు జమ కాకపోతే వాట్సాప్ కంప్లెయింట్ ద్వారా దానిని పరిష్కరిస్తాం. 2 శాతం మంది తల్లుల అకౌంట్స్ ఇనాక్టివ్‌లో ఉన్నాయి. వారిని మెసేజ్ ద్వారా అప్రమత్తం చేశాం. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర ద్వారా పిల్లలకు స్కూల్ కిట్ అందచేత చేపట్టాం'. అని లోకేష్ వెల్లడించారు. ప్రభుత్వ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం సన్నబియ్యంతో పెడుతున్నామని లోకేష్ ఈ సందర్భంగా తెలియచేశారు.




## పఠాన్‌కోట్‌లో వాయుసేన హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్




భారత వాయుసేనకు చెందిన అత్యాధునిక అపాచీ అటాక్ హెలికాప్టర్ పంజాబ్‌లో అత్యవసరంగా ల్యాండ్ అయింది. పఠాన్‌కోట్ సమీపంలోని ఒక గ్రామంలో శుక్రవారం ఈ ఘటన చోటుచేసుకుంది. సాంకేతిక సమస్య తలెత్తినట్లు ప్రాథమికంగా తెలియడంతో, పైలట్లు ముందుజాగ్రత్త చర్యగా హెలికాప్టర్‌ను సురక్షితంగా కిందకు దించారు.పఠాన్‌కోట్ వైమానిక స్థావరం నుంచి గాల్లోకి ఎగిరిన కొద్దిసేపటికే హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో పైలట్లు అప్రమత్తమై, నంగాల్‌పుర్ పరిధిలోని హాలెడ్ గ్రామంలో ఉన్న ఒక ఖాళీ ప్రదేశంలో హెలికాప్టర్‌ను అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ఈ ఘటన కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం కానీ వాటిల్లలేదని, అంతా సురక్షితంగా ఉందని అధికారులు స్పష్టం చేశారు.సమాచారం అందుకున్న వాయుసేన అధికారులు, సాంకేతిక నిపుణుల బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నాయి. హెలికాప్టర్ ఎందుకు అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చిందనే దానిపై భారత వాయుసేన ఇంకా అధికారికంగా ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు.భారత వాయుసేనకు చెందిన హెలికాప్టర్లు అత్యవసరంగా ల్యాండ్ అవడం ఇదే మొదటిసారి కాదు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో గుజరాత్‌లోని జామ్‌నగర్ సమీపంలోని చెంగా గ్రామంలో వాతావరణం అనుకూలించకపోవడంతో వాయుసేనకు చెందిన ఒక హెలికాప్టర్‌ను ఇలాగే అత్యవసరంగా దించాల్సి వచ్చింది.అంతకుముందు, గత ఏడాది ఏప్రిల్‌లో లధఖ్‌లో జరుగుతున్న సైనిక శిక్షణ విన్యాసాల సమయంలో ఇదే రకమైన అపాచీ హెలికాప్టర్ ఒకటి దెబ్బతినడంతో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. అలాగే, 2024 మే నెలలో మధ్యప్రదేశ్‌లోని భింద్ జిల్లాలో ఒక వాయుసేన హెలికాప్టర్ సాంకేతిక సమస్య కారణంగా పొలాల్లో దిగింది.

## అన్నదాత సుఖీభవ డేట్ ఫిక్స్




రూ.15,000 నేరుగా నగదు మద్దతుగా అందించడానికి అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయనుంది. ఈ మొత్తాన్ని మూడు విడతల్లో జమ చేయనుంది.కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ 20వ విడతకు సంబధించిన నిధులను ఈనెల 20న విడుదల చేసేందుకు సిద్ధమైంది. అదే రోజున ఏపీ ప్రభుత్వం తొలి విడత అన్నదాత సుఖీభవ నిధులను (రూ.5వేలు) రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. దీంతో మొత్తం రూ.7వేలు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి.

## కేటీఆర్‌కు నోటీసులు, అందాల పోటీలపై స్పందించిన హరీశ్ రావు



ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని, కేటీఆర్‌కు ఇచ్చిన తాజా నోటీసులే ఇందుకు నిదర్శనమని శుక్రవారం సామాజిక మాధ్యమం వేదికగా హరీశ్ రావు విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలు గురించి కేటీఆర్ నిరంతరం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని, ఆయన నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకే రేవంత్ రెడ్డి ఈ నోటీసులు పంపించారని హరీశ్ రావు ఆరోపించారు."రేవంత్ రెడ్డి ప్రభుత్వం 18 నెలల పాలనలో డైవర్షన్ పాలిటిక్స్‌ను అమలు చేస్తూ బీఆర్ఎస్‌ను బద్నాం చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఎన్ని ప్రయత్నాలు చేసినా రేవంత్ రాజకీయ అరాచకత్వం గెలిచే ప్రసక్తే లేదు. రేవంత్ రెడ్డి డ్రామా, డైవర్షన్ రాజకీయాలు ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యాయి" అని తన పోస్టులో పేర్కొన్నారు.ఫార్ములా–ఈ రేసింగ్‌తో తెలంగాణ ప్రతిష్ఠ పెరిగిందని, పెట్టుబడులు కూడా వచ్చాయని హరీశ్ రావు గుర్తుచేశారు. ఇది రేవంత్ రెడ్డి ఓర్వలేకపోతున్నారని ఆయన విమర్శించారు. "2000లో చంద్రబాబు ఫార్ములా వన్ కోసం కృషిచేసి నిర్వహించలేకపోయాడు. అలాంటిది కేటీఆర్ కృషి చేసి ఫార్ములా వన్ వంటి ప్రతిష్ఠాత్మక రేస్‌ను భారతదేశానికి, అందులోనూ హైదరాబాద్‌కి తీసుకొచ్చారు. ఎలక్ట్రిక్ వాహనాల మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తెలంగాణను మార్చేందుకు ఫార్ములా ఈ రేస్‌ను హైదరాబాద్‌లో నిర్వహించి పెట్టుబడులను ఆకర్షించారు. అమర్ రాజా వంటి కంపెనీలు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చాయి" అని హరీశ్ రావు వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అందాల పోటీలు నిర్వహించి రాష్ట్ర పరువును, దేశ పరువును మంటగలిపిందని హరీశ్ రావు విమర్శించారు. "అందాల పోటీతో లాభం లేదు కానీ రాష్ట్ర పరువు మాత్రం తీశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు, రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నందుకు కేటీఆర్‌కి ఏసీబీ నోటీసులు ఇచ్చారని స్పష్టమవుతున్నది. రేవంత్ రెడ్డీ.. నువ్వు ఎన్ని రకాలుగా వేధించినా నీ వైఫల్యాలను ఎండగట్టడం మాత్రం బీఆర్ఎస్ పార్టీ ఆపదు" అని హెచ్చరించారు.

## కుమారుడి అడ్మిషన్ కోసం పటాన్‌చెరు వెళ్లిన పవన్ కల్యాణ్?

పాఠశాలకు వెళ్లినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.కాగా, పాఠశాలలో అడ్మిషన్‌కు సంబంధించిన వివరాలను పవన్ అడిగి తెలుసుకున్నారని, అక్కడి సౌకర్యాలను కూడా పరిశీలించారని సమాచారం.ఇటీవల పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్‌లోని పాఠశాలలో అగ్నిప్రమాదం బారినపడిన విషయం తెలిసిందే. ఈ సంఘటన నేపథ్యంలోనే, కుమారుడి చదువుల కోసం హైదరాబాద్‌లోని ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే పటాన్‌చెరులోని ఐఎస్‌హెచ్‌ను ఆయన సందర్శించి ఉంటారని భావిస్తున్నారు.

# గ్రామదేవత పోలేరమ్మకు ప్రత్యేక పూజలు





రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): మండలంలోని మంచికల్లు గ్రామంలో పోలేరమ్మ తల్లి ఆలయ 13వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజల ఇలవేల్పుగా వర్ధిల్లుతున్న పోలేరమ్మ తల్లికి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరునాళ్ల సందర్భంగా ఉదయాన్నే ఆలయంలో అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కె వెంకటాచార్యులు అమ్మవారి మూల విగ్రహమూర్తిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఆలయంలో అమ్మవారికి జలబిందెలతో అభిషేకాలు చేశారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ భక్తులకు అన్నదానం చేశారు. సాయం సమయంలో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై అమ్మవారి ఉత్సవ మూర్తిని మంగళ వాయిద్యాలతో ఊరేగించి గ్రామోత్సవం జరిపారు.

# యువతి అనుమానాస్పద మృతి...



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ - శివారెడ్డి (శుభోదయం న్యూస్): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం కలసపాడు మండలం చింతల పల్లె గ్రామ సమీపాన యువతి అనుమానాస్పద మృతి. మృతురాలు పోరుమామిళ్ల మండలం, కావులకుంట్ల గ్రామానికి చెందిన ఎలిజిబెత్(22) గా గుర్తింపు. మృతురాలు కవలకుంట్ల గ్రామానికి చెందిన నారి పోగు ఓబయ్య కుమార్తె.మృతదేహాన్ని పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.

# ఫీల్డ్ అసిస్టెంట్ ని పరామర్శించిన ఎమ్మెల్యే...



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్- శివారెడ్డి (శుభోదయం న్యూస్ ):మంచి వైద్యం అందించండి డాక్టర్స్ ను ఆదేశించిన గౌరవ బద్వేల్ నియోజక వర్గ శాసన సభ్యురాలు శ్రీమతి డా.దాసరి సుధ మేడం రెండు రోజులు క్రితం అట్లూరు మండలం లింగాలకుంట వద్ద కారు బైక్ ను డీ కొట్టిన సంఘటనలో పోరుమామిళ్ల మండలం గానుగపెంటకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రీ రామ్మోహన్ మరియు శ్రీ రమణయ్య తీవ్ర గాయాలు అయి కడప లోని జగదీష్ న్యూరో ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని గౌరవ ఎమ్మెల్యే శ్రీమతి డా.దాసరి సుధ మేడం ఆసుపత్రి కి వెళ్ళి వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్స్ ను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు శ్రీ వెంగల్ రెడ్డి,సర్పంచ్ శ్రీ వీరభద్రుడు,నాయకులు కృష్ణా రెడ్డి ఇతర ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

# సమాజాన్ని తట్టి లేపే ఆయుధం - ప్రజా కలలు...





బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్- శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): పాలక ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతిఘటనోద్యమానికి వేదికగా ఒంగోలు సిపిఐ రాష్ట్ర మహాసభలో వేయి కలలు వంద గొంతుకలుఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర స్థాయి శిక్షణ శిబిరం ప్రారంభంలోజి. ఈశ్వరయ్య సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుజూలై 22 నుండి 24 వరకు బద్వేలలో సిపిఐ జిల్లా మహాసభలు, ఆగస్టు 20 నుండి 24 వరకు ఒంగోలులో రాష్ట్ర మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం స్థానిక బద్వేలు ఎద్దుల ఈశ్వర్ రెడ్డి నగర్లో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఐదు రోజుల రాష్ట్రస్థాయి శిక్షణ శిబిరాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జీ ఈశ్వరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో రోజు రోజుకు పెరిగిపోతున్న అసమానతలు, దోపిడీ, అణచివేత మనిషిగా మన మనస్సును కలిచేస్తున్నాయి. మానవ సమాజంలో సమానత్వం, స్వేచ్ఛ, గౌరవం అనే విలువలు రోజురోజుకీ గాలికొదిలిపోతున్నాయి. దళితులు, మైనారిటీలు, ఆదివాసీలు వంటి అణగారిన వర్గాలపై జరుగుతున్న దాడులు... మహిళలపై అమానవీయమైన దౌర్జన్యాలు... ఇవన్నీ ఒక ఆత్మశోచనాత్మక సమాజాన్ని సూచిస్తున్నాయి.ఈ విషవాయువుల నడుమ, సంస్కృతిక రంగంలో కార్పొరేట్ శక్తులు చొరబడటం తీవ్రంగా ఆందోళన కలిగిస్తోంది. మహిళలను వస్తువులుగా చిత్రీకరించే అంగాంధ వినోదం పేరుతో, యువతను పెడదారి పట్టించే మార్గాలు బలంగా పాతుకుపోతున్నాయి. ఈ మాయల ప్రపంచంలో యువత సత్యాన్ని, తాత్వికతను విస్మరించేస్తున్నారు. మౌలిక సమస్యలైన ఆకలి, పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యతను పట్టించుకోకుండా పాలక వర్గాలు మత రాజకీయాలు, వైశ్యమ్య విధానాలనే అస్త్రాలుగా చేసుకుని ప్రజలను మోసగిస్తున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా కళారూపాల పాత్ర మరింత కీలకమవుతుంది. ప్రజలను చైతన్యపరచే శక్తి కళలో ఉంది. సంగీతం, నాటకం, నృత్యం, పద్యరూపంలో అభిప్రాయాలను వ్యక్తీకరించడం ద్వారా సామాజిక న్యాయాన్ని, మార్పును నడిపించగలం. ప్రజానాట్యమండలి వంటి సంస్థలు ప్రజల అభ్యుదయానికి ఒక దీపస్తంభంగా నిలబడాలి. ఒక పాట, ఒక నాటకం సమాజాన్ని ఉలిక్కిపడేలా చేయగలదు. అది ప్రజా సమస్యలను కొత్త కళ్ళతో చూసేలా చేస్తుంది. అది మనిషిని ప్రశ్నించేటట్లుగా చేస్తుంది. కాబట్టి, ఈ శిక్షణ శిబిరం లక్ష్యం ఒక్క నృత్యం, ఒక్క పాట నేర్పడమే కాదు. ఇది ఒక సాంస్కృతిక ఉద్యమానికి బీజం వేయడమే. యువత కళను ఆయుధంగా మలుచుకొని, ప్రజల కష్టాలను ఆవిష్కరించే కళాకారులుగా ఎదగాలి. అప్పుడు మాత్రమే మన సమాజం ఒక నూతన దిశగా ప్రయాణిస్తుంది అన్నారు. ఎర్రని జెండా పాటకు కోలాటం నృత్య రూపకం, డప్పుల ప్రదర్శన నిర్వహించారుఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు రామకృష్ణ, పి చంద్రశేఖర్, వి వీరశేఖర్, పల్లవోలు రమణ, వర్మ, అనంతలక్ష్మి, పడిగే వెంకటరమణ, బాల ఓబయ్య, ఇమ్మానియేల్, పీవీ రమణ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# శనివారం విద్యుత్ అంతరాయం - విద్యుత్ శాఖ అధికారులు బద్వేల్....




బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ - శివారెడ్డి (శుభోదయం న్యూస్): బద్వేల్ పట్టణంలో రేపు అనగా 14/06/2025 ఉదయం 9.00 ల నుండి 1.00గం.ల వరకు 132కేవీ బద్వేల్ సుబస్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా బద్వేలు,గోపవరం, అట్లూరు మరియు బి. మట్టం మండలాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. భరణికృష్ణ,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. కుళ్ళాయప్ప తెలియచేశారు.వినియోగదారులు సహకరించవలసినదిగా కోరడమైనది.

# కేసరపల్లి గ్రామంలో ఘనంగా.... పునీత అంతోని వారి మహోత్సవం



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : విజయవాడ మేత్రాసన పీఠాధిపతులు తెలగతోటి రాజారావు పలువురు గురువులు దివ్యబలిపూజ సమర్పించారు. పీఠాధిపతులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అంతోని వారి లాగా భక్తి శ్రద్ధతో కలిగి ఉండాలని,యువత మంచి మార్గంలో నడవాలని తెలియజేశారు..నూతనంగా బాల బాలికలకు దివ్య సత్ప్రసాదం ఇచ్చిన్నారు.ఈ పండగ మహోత్సవ లో కేసరపల్లి కర్తలు రె.ఫాదర్ నూతలపాటి కిషోర్ గన్నవరం విచారణ కర్తలు పసల తామస్ మరియు విజయవాడ మేత్రాసన గురువులు కన్యా స్త్రీ లు, సంఘ పెద్దలు మరియ మాత దళ సభ్యులు,యువతి యువకులు,అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు. సుమారు గా నాలుగు వేల మంది కి ప్రేమ విందు ఏర్పాటు చేసిన్నారుఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.సాయంత్ర పునీత అంతోని వారి తేరు తో గ్రామం పుర వీధుల్లో ప్రదక్షిణ జరిగింది.

## తమ సమస్యలు పరిష్కరించండి మున్సిపల్ ఇంజనీరింగ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ధర్నా




గుంతకల్లు ప్రతినిధి పల్లె రామాంజనేయులు జూన్ 14 (శుభోదయం న్యూస్) : తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ ఇంజనీరింగ్ ఔట్ స్కోర్ ఉద్యోగులు శుక్రవారం పట్టణంలో ధర్నా నిర్వహించారు మున్సిపల్ కార్యాలయం నుంచి ధర్నా మెయిన్ రోడ్డు గుండా గాంధీ చౌక్ వరకు కొనసాగింది ఈ సందర్భంగా జేఏసీ జిల్లా అధ్యక్షుడు సూరి మాట్లాడుతూ ప్రభుత్వం మా డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ముఖ్యంగా సమాన పనికి సమానమేతంగా 26000 ఇవ్వాలన్నారు ఇప్పుడు ప్రభుత్వం 15000 రూపాయలు వేతనాన్ని ఇస్తున్నదని ఈఎస్ఐ పిఎఫ్ పట్టుకొని 13000 చేతికి వస్తున్నదని దీంతో కుటుంబ పోషణ బరువైపోతుందన్నారు ముఖ్యంగా వస్తువు ధరలు పెరిగిపోయిన దృష్ట్యా ఈ వేతనం చాలడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు అవుట్ స్కోరింగ్ఉద్యోగం నుండి తమను రెగ్యులర్ ఉద్యోగులుగా తీసుకోవాలన్నారు రెగ్యులర్ ఉద్యోగులతో పాటు పదవి విరుగున్న తర్వాత తమకు వచ్చి అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉద్యోగులు మల్లేష్ మస్తాన్ సురేంద్ర పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి గుడికి విరాళం : ఫ్రెంట్ సైడ్ టైల్స్




లేపాక్షి, మండల రిపోర్టర్ - అమరేష్ (శుభోదయం న్యూస్) : మండల పరిధిలోని కంచిసముద్రం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణంలో భాగంగా ఫ్రెంట్ సైడ్ టైల్స్ తనవంతు గా విరాళంగా అదించిన మద్దిపి గ్రామంలో వున్న పెద్దప్పయ్య గారి గంగిరెడ్డి కుమారుడు లక్ష్మి నారాయణ రెడ్డి ఇంతే కాకుండా మరింత సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.

## మాల్యం గ్రామంలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్య మిత్ర కార్యక్రమం



కనేకల్, మండల విలేఖరి - మాల్యం కిరణ్ కుమార్ జూన్ 14 (శుభోదయం న్యూస్) : కనేకల్ మండలం మాల్యము గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సర్వేపల్లిరాధాకృష్ణ విద్యా మిత్ర కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కురువ రామన్న వైస్ చైర్మన్ కృష్ణవేణి ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్ టిడిపి సీనియర్ నాయకులు ప్రభాకర్ యువరాజ్ గౌడ్ శరవణ గౌడ్ చంద్రశేఖర్ గౌడ్ కృష్ణారెడ్డి కురుబవన్నూరు స్వామి కురుబసూరి చిన్నబాబు వద్దే కృష్ణప్ప జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటో మోటార్ కార్మికులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు పరచాలి : బి సురేష్



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 14 (శుభోదయం న్యూస్) : భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆటో మోటార్ కార్మికులకు ఎన్నికల హామీలుగా ఇచ్చిన జీవో నెంబర్ 21 ఆటో మోటార్ కార్మిక రంగానికి వ్యతిరేకంగా ఉన్నదని అధిక పెనాల్టీలను కార్మికుల నుండి దోచుకునడానికి ఉన్నదని తాము అధికారంలోకి వస్తే రద్దు చేస్తామని, ఆటో మోటార్ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు అధికంగా ఉన్నాయని వాటిని తగ్గిస్తామని, వాహన మిత్ర పథకం కింద ప్రతి కార్మికుడికి 15000 రూపాయలు అందజేస్తామని, ప్రతి డ్రైవరు వాహన కొనుగోలుకు ఐదు శాతం వడ్డీతో నాలుగు లక్షల రూపాయలు బ్యాంకు లోన్లు ఇప్పిస్తామని కార్మికులకు అనేక వాగ్దానాలను ఎన్నికల అప్పుడు కూటమి ప్రభుత్వం ప్రకటించడం జరిగినది. అయినా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు అమలు పరచలేదుని ఈరోజు పొట్టి శ్రీరాములు సర్కిల్లో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు పరచాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగినద కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈ 12 నెలల కాలంలోనే 1,50,000 కోట్ల రూపాయలను అప్పులు చేయడం జరిగినది. కానీ కార్మిక సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా అమరావతి రాజధాని, పోలవరానికి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడానికి వేల కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరుగుతున్నది. ఆటో మోటార్ కార్మికులకు కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు పరచకుండా ద్రోహం చేస్తున్నది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆటో మోటార్ రవాణా కార్మికులకు ఎన్నికల హామీలను అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాము లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ప్రభుత్వానికి తెలుపుతున్నాము. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్, ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, జిలాన్, రామ్ దాస్, ఆటో యూనియన్ నాయకులు గోపి, రామంజి, ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు షేక్షావలి, భాషా, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# శిరివరంలో రాయితీపై పశు దాణా పంపిణీ






లేపాక్షి, మండల రిపోర్టర్ - అమరేష్ (శుభోదయం న్యూస్) : మండల పరిధిలోని శిరివరం గ్రామం లోహిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు లేపాక్షి మండలం శిరివరం పంచాయతీలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 50 శాతం రాయితీ తో పశు దాణా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ మరియు లేపాక్షి మండల అధ్యక్షులు వెంకటాపురం అభి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం మరియు ఉత్పత్తిని కాపాడడానికి రాయితీ పై పశువులకు నాణ్యమైన సమీకృత దాణా సరఫరా చేస్తున్నారని, తెల్ల రేషన్ కార్డు కలిగిన పాడి రైతులకు 50 కిలోల సంచి 1110 ? రూపాయలకు అందిస్తున్నారని, ఆడి రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సర్పంచ్ నేత్రావతి, పశుసంవర్ధక శాఖ అధికారులు, టిడిపి నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరువేల మార్క్‌ను దాటిన కొవిడ్ కేసులు

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా కొవిడ్ వేగంగా విజృంభిస్తోంది. దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 6,000 మార్క్‌ను దాటినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ ఆదివారం ప్రకటించింది. కొత్తగా 6,133 కేసులు నమోదు కాగా, గడిచిన 24 గంటల్లో ఆరు మరణాలు నమోదయ్యాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. 48గంటల్లో 769 కొత్త కేసులు నమోదవగా, కేరళ మొదటి స్థానంలో ఉందని తెలిపింది. గుజరాత్, పశ్చిమబెంగాల్, ఢిల్లీ తరువాతి స్థానాల్లో ఉన్నాయని పేర్కొంది. ఈ ఏడాది జనవరి నుండి దేశంలో 65 మరణాలు నమోదుకాగా, మే 22 నాటికి దేశంలో మొత్తం 257 యాక్టివ్ కేసులు ఉన్నాయి. పెరుగుతున్న కేసుల దృష్ట్యా కేంద్రం దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్స్‌ను నిర్వహిస్తోందని అధికారిక వర్గాలు తెలిపాయి. ఆక్సీజన్, ఐసోలేషన్ బెడ్‌లు, వెంటిలేటర్లు మరియు అవసరమైన మెడిసెన్స్‌ను అందుబాటులో ఉండేలా చూడాలని అన్ని రాష్ట్రాలను ఆదేశించినట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి.

## గాజాలో యుద్ధాన్ని ముగించాలంటూ రోమ్‌లో భారీ ప్రదర్శన

రోమ్ : గాజాలో యుద్ధాన్ని వెంటనే ముగించాలని డిమాండ్ చేస్తూ శనివారం సుమారు 30,000మంది ప్రదర్శనకారులు రోమ్ వీధుల్లో భారీ ర్యాలీ చేపట్టారు. ఇటలీ ప్రధాన ప్రతిపక్షమైన వామపక్షంతో పాటు పలు పార్టీల పిలుపుమేరకు దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల నుండి వచ్చిన నిరసనకారులు ర్యాలీలో పాల్గన్నారు. వీరిలో చిన్న పిల్లలతో ఉన్న కుటుంబాలు కూడా ఉన్నాయి. మితవాద ప్రభుత్వం మౌనంగా ఉందని, గాజాలో మారణకాండపై ప్రభుత్వం తన వైఖరిని వెల్లడించాలని డిమాండ్ చేశారు. పాలస్తీనా, ప్రతిపక్ష పార్టీల జెండాలను చేతబూని "ఊచకోతను ఆపండి, కుట్రను ఆపండి" అనే ప్లకార్డులను నిరసనకారులు ప్రదర్శించారు. పాలస్తీనియన్ల ఊచకోతకు, ఇజ్రాయిల్ అధ్యక్షుడు నెతన్యాహూ నేరాలను ఎండగట్టేందుకు ఇది ఒక అపారమైన ప్రజా ప్రతిస్పందన అని ఇటలీ సెంటర్ లెఫ్ట్ డెమోక్రటిక్ పార్టీ నేత ఎల్లీష్లీన్ పేర్కొన్నారు. మెలోనీ ప్రభుత్వ విధానం మాదిరిగా కాకుండా మౌనంగా ఉండని మరొక ఇటలీ ఉందని ఇటలీ ప్రధాని జార్జి మెలోనీని ఎండగడుతూ ఆమె పేర్కొన్నారు. అసాధారణమైన ఊచకోత జరిగినప్పటికీ, క్రూరమైన, అనుచితమైన ప్రతిచర్య జరిగినప్పటికీ ఇటాలియన్ ప్రభుత్వం స్పందించడం లేదని ట్యునీషియా ప్రదర్శనకారుడు ఒకరు అన్నారు.

# రాహుల్ గాంధీని ప్రజలు తిరస్కరించారు, అందుకే ఆయనకు కోపం..

న్యూఢిల్లీ : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగినట్లు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలపై మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఆదివారం తీవ్ర విమర్శలు చేశారు. "రాహుల్ గాంధీని ప్రజలు తిరస్కరించినప్పటికి నుంచి ఆయన ప్రజాస్వామ్య ప్రక్రియను పదే పదే అవమానిస్తున్నారు" అని ఆరోపించారు. "రాహుల్ గాంధీ నిరంతరం ప్రజాస్వామ్య ప్రక్రియను అవమానిస్తున్నారు. ఆయన ప్రజాతీర్పును పదే పదే అగౌరపరుస్తున్నారు. ప్రజలు రాహుల్ గాంధీని తిరస్కరించారు. ప్రతీకారంగా ఆయన ప్రజల్ని తిరస్కరిస్తున్నారు. ఇది కాంగ్రెస్ పార్టీని మరింత క్షీణతలోకి నెట్టివేస్తుంది" అని ఫడ్నవీస్ అన్నారు. దీనికి ముందు, శనివారం రోజు రాహుల్ గాంధీ ఒక వార్తా పత్రిక కథనంలో.. 2024 మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు "ప్రజాస్వామ్యాన్ని మోసగించడానికి ఒక ప్రణాళిక" అని పేర్కొన్నారు. మహారాష్ట్రలో "మ్యాక్ ఫిక్సింగ్" జరిగినట్లు బీహార్ లో కూడా చేస్తారని ఆయన ఆరోపించారు. అయితే, రాహుల్ గాంధీ వాదనల్ని 'పూర్తిగా అసంబద్ధం" అని కేంద్రం ఎన్నికల సంఘం తోసిపుచ్చింది. దీనికి కౌంటర్‌గా సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఆదివారం వార్తా కథనంలో రాహుల్ గాంధీ తీరును ప్రశ్నించారు. "ప్రజాస్వామ్య ప్రక్రియ, రాజ్యాంగ సంస్థలపై నిరంతరం సందేహాలు వ్యక్తం చేయడం ద్వారా, దేశాన్ని ఎటు వైపు తీసుకెళ్తున్నారు..? ఎలాంటి విషాన్ని వ్యాపింపచేస్తున్నారు..?" అని అడిగారు. "మహారాష్ట్రలో ఓటమి ఎంత తీవ్రంగా బాధించిందో నాకు అర్థమైంది. కానీ మీరు రైతులు, మహిళలు, పౌరులు,మహారాష్ట్ర ప్రజల అభిప్రాయాన్ని ఇలా అవమానించడం కొనసాగిస్తే, రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని ఎప్పటికీ క్షమించరు. ముఖ్యమంత్రిగా, ప్రజా సేవకుడిగా, మహారాష్ట్ర ప్రజలకు జరిగిన ఇటువంటి అవమానాన్ని నేను ఎల్లప్పుడూ ఖండిస్తాను" అని ఫడ్నవిస్ అన్నారు. గతేడాది మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి 288 సీట్లకు గానూ 235 సీట్లను గెలుకుంది. కాంగ్రెస్ నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ(ఎంవీఏ)లోని కాంగ్రెస్-16, శివసేన (ఠాక్రే)-20, శరద్ పవార్ ఎన్సీపీ-10 సీట్లు మాత్రమే గెలుచుకుంది. ఆరు దశాబ్ధాలలో తొలిసారిగా ప్రతిపక్ష నాయకుడి హోదా పొందలేకపోయారు.

## అమరావతి ప్రజలకు జగన్, భారతీ రెడ్డి క్షమాపణ చెప్పాల్సిందే..!



**అమరావతి,:**అమరావతిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. ఇటీవల వైస్సార్సీపీ నాయకుల మాటలు రాష్ట్ర గౌరవాన్ని భంగపరచేలా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. అమరావతిని కించపరిచేలా పదాలను ఉపయోగించడంపై తీవ్ర అభ్యంతరకరం చేసారు. అమరావతి అంటేనే జగన్మోహన్ రెడ్డికి అక్కసు.. మూడు రాజధానులు పేరుతో విషం కక్కారని హోం మంత్రి వ్యాఖ్యానించారు. వైసీపీ పాలన మొదటి నుంచీ అమరావతిని నిర్లక్ష్యం చేయడమే లక్ష్యంగా తీసుకున్నట్లు ఆమె ఆరోపించారు. అమరావతి సాధన పోరాటంలో 270 మంది చనిపోయారు. ఇప్పుడు పునర్నిర్మాణ పనులు వేగంగా సాగుతుంటే ఎందుకు ఓర్వలేకపోతున్నారు? అని ఆమె ప్రశ్నించారు. అమరావతిని వేశ్యల రాజధాని అని అభద్రంగా చెప్పే వారిని ప్రోత్సహించిన వారెవరో బయట పెట్టాలని ఆమె స్పష్టం చేశారు. ఇక చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతిలో జరిగిన మీటింగ్‌లో ప్రభుత్వాన్ని వ్యతిరేకించేలా మాట్లాడారని, కానీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడమంటే మహిళలను కించపరచడమా? అని అనిత ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ పేరు దెబ్బతీయడానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు అర్థం చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో జగన్ మోహన్ రెడ్డి, ఆయన భార్య భారతీ రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనుచిత వ్యాఖ్యల వెనుక కుట్రదారులపై చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటాం. వారి పత్రిక, ఛానల్‌పై ఫిర్యాదులు వచ్చాయి. వాటిపై చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఇక కృష్ణం రాజు కుమార్తెపై టీడీపీ సోషల్ మీడియాలో చేసిన పోస్టులపై స్పందిస్తూ, ఆ వ్యాఖ్యలు కూడా తప్పేనని చెప్పాను. ఆ పోస్టులను తొలగించమని సూచించానని అనిత చెప్పారు. ఒక వ్యక్తి చేసిన మూర?పు వ్యాఖ్యలను ఖండించాలి. కానీ అమరావతి రైతులు, మహిళల మధ్యకి వెళ్లి నిజంగా చెప్పగల ధైర్యం ఎవరికి ఉందో చూడాలి అంటూ విమర్శల దాడి చేశారు.

# తల్లికి వందనంతో సంబరాలు



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు, జూన్ 14 (శుభోదయం న్యూస్) : తల్లికి వందనం పథకం ద్వారా నగదు పడిన లబ్ధిదారులు శుక్రవారం 12వ వార్డులో సంబరాలు చేసుకున్నారు రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ సంబరాలు చేసుకున్నారు ఎన్టీ రామారావు చంద్రబాబు నాయుడు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.

# నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మెన్ గా బాధ్యతలు స్వీకరించిన గుంటుపల్లి హరిబాబు



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): టేక్కే మార్కెట్ యార్డ్ నందు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా గుంటుపల్లి హరిబాబు బాధ్యతలు స్వీకరించారు .. అనంతరం కార్యాలయ సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు . రైతులకు ఏ కష్టం వచ్చినా నేను ముందుండి సమస్యను పరిష్కరిస్తానన్నారు . ఈ బాధ్యత తీసుకున్న అనంతరం మరింత బాధ్యత నాపై పెరిగిందని రైతులకు కచ్చితంగా అండగా ఉంటామన్నారు . అలాగే నాకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి , మంత్రులు నారా లోకేష్ కి , ఎన్ఎండి ఫరూక్ కి మరియు టీడీపీ నాయకులకు , అధికారులకు , శ్రేయోభిలాషులకు అందరికీ రుణపడి ఉంటానని తెలిపారు.

## అమ్మ ఒడి పథకం అమలుపై
## వైసిపి కార్యకర్తలు సైతం హర్షం
## కూటమి ప్రభుత్వం ఇచ్చిన
## మాట నిలబెట్టుకుని ఆనందం వ్యక్తం చేస్తున్న తెలుగు తమ్ముళ్లు



బల్లికురవ, శుభోదయం న్యూస్ : ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో సూపర్ సిక్స్ పథకాలలో ఒక పథకం అయినటువంటి అమ్మ ఒడి పథకాన్ని అమలు చేసి అమ్మల ఖాతాలలో నగదుని జమ చేసి కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటలను నెరవేర్చుకుందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ కార్యకర్తలు సైతం ఈ పథకం అమలుపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మిగిలిన పథకాలను సైతం సహకాలం లో అమలుపరచాలని కోరుకుంటున్నామని ప్రజానీకం తెలుపుకుంటున్నారు. ఈ పథకాల అమలతో పేద మధ్య తరగతి కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని, పేద విద్యార్థులకు ఉన్నత విద్యకు ఉపయోగపడుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# పల్లెల్లో కరువవుతున్న ప్రశాంతత పెట్రేగిపోతున్న వ్యక్తిగత కక్షలు..



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: బోగోలు మండలంలోనిపలుగ్రామాలలో వ్యక్తిగతకక్షలుపెట్రేగిప్రశాంత వాతావరణానికిభంగం కలుగుతున్నపరిస్థితులు నెలకొన్నాయి. గతరెండురోజుల క్రితంబోగోలుమండలం జువ్వలదిన్నెలోమర్రికమలాకర్(24)అనేయువకుడ్నిఅదే గ్రామానికిచెందినమున్నంశివయ్య, సీనయ్య,కొండయ్యఅనేవ్యక్తులు తీవ్రంగాగాయపరచడంతో నెల్లూరుప్రభుత్వఆసుపత్రిలో చికిత్సపొందుతూకేసునమోదు చేయించారు. అదేక్రమంలో కడనూతలలోస్థలవివాదంలోఇరు వర్గాలవారుదాడులుచేసుకుని తీవ్రంగాగాయపరచుకున్న సంఘటనచోటుచేసుకుంది. బోగోలుమేజరుపంచాయతీ కుమ్మరవీధిలోయువకుడ్నికత్తితో పొడిచినవైనంవెలుగుచూసింది. కప్పరాళ్లతిప్పలోబాలిక విషయంలోఇరువర్గాలవారికి ఘర్షణలుచెలరేగుతున్నాయి. ప్రశాంతంగాఉన్నగ్రామాలలోఈ మధ్యకాలంలోగొడవలుచెలరేగి శాంతిభద్రతలకుభంగంకలిగే పరిస్థితులునెలకొన్నాయి. పోలీసు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులుతక్షణం సంఘటనలపైదృష్టిసారించి కఠినంగావ్యవహరించకపోతే మరిన్నిసంఘటనలుచోటు చేసుకోవడంతోపాటుప్రాణాలు తీసుకునేపరిస్థితులుకూడాసంభవించేప్రమాదంఉంది.

## లింగసముద్రం మండలం ఏరియా
## పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ గా డాక్టర్ చెనకేశవులు



లింగసముద్రం, మండలం రిపోర్టర్ - కె సురేష్ (శుభోదయం న్యూస్): ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జరిపిన బదిలీలలో భాగంగా నెల్లూరు జిల్లా వలేటివారి పాలెం ప్రాంతీయ పశువైద్య సాల అసిస్టెంట్ డైరెక్టరగా డాక్టర్ చెన్నకేశవులు తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం వైద్యసాల నుండి బదిలీ పై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్. బ్రహ్మయ్య అద్దంకి పశువైద్యాశాలకు వెళ్లారు. ఈ సందర్భంగా డాక్టర్ చెన్న కేశవులు మాట్లాడుతూ 'తాను లింగసముద్రం, వలేటివారి పాలెం మండలాలకు గతంలో డాక్టరగా పనిచేసానని ఇప్పుడు ఈ రెండుమండలాలకు కలిపి అసిస్టెంట్ డైరెక్టర్ గా రావటం సంతోషం గా ఉందని తెలియచేసారు. రెండు మండలాల పశుపోశకుకులు అందరు తనకు గతంలో చాలా బాగా సహకరించరని ఇప్పుడు కూడా పశువైద్య సేవలు సిబ్బంది ద్వారా వారికీ చేరువచేస్తానని తెలిపారు. గోకులం షెడ్డులు, పశుగ్రాస ల సాగు, పశువులకు అంటువ్యాధులు రాకుండా ముందస్తు టీకాలు చేయించి, పశుపోశకులకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. తాను ఇక్కడకి గా రావటానికి సహకరించిన నాయకులకు, పశుపోషకలకు, మిత్రులకు ధన్యవాదములు తెలిపారు.

# సైదాపురం ఎమ్మార్వోగా సుభద్ర



నెల్లూరు జిల్లా ప్రతినిధి - శ్రీనివాసులు (శుభోదయం న్యూస్): సైదాపురం ఎమ్మార్వో గా బాధ్యతలు చేపట్టిన యం.సుభద్రకి పుష్పగుచ్చాలు శాలువాలతో ఘనంగా సత్కరించిన టిడిపి నాయకుడు పాములూరు శ్రీనివాసులు నాయుడు మరియు తదితరులు.

## రామగుండం పోలీస్ కమీషనరేట్ లో
## నూతనంగా ఏర్పడిన నాలుగు పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) : ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు మంజూరైన పోలీస్ స్టేషన్లను ఈరోజు రాష్ట్ర మంత్రులు. దుద్దిళ్ల శ్రీధర్ బాబు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్. బాను ప్రసాద్ రావు లు, రామగుండం పోలీస్ కమీషనర్. అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., పెద్దపల్లి కలెక్టర్ శ్రీ కోయ హర్ష, పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్ లు తదితరులతో కలిసి నూతనంగా మంజూరైన ఎలిగేడు పోలీస్ స్టేషన్, పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ లను ప్రారంభించారు. నూతన పోలీస్ స్టేషన్ ల ఏర్పాటుకు మంత్రి స్థానిక ఎమ్మెల్యే. చేసిన ప్రయత్నం, కృషి ఫలితగా ఒక రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోనే నాలుగు పోలీస్ స్టేషన్లను మంజూరు కావడం జరిగిందని. ఇది గొప్ప విషయం అన్నారు. నూతనంగా ఏర్పడిన పోలీస్ స్టేషన్లో అధికారులకు సిబ్బంది అనుభవం కలిగిన వారిని ఇవ్వడం జరిగింది. అదే విధంగా వారికి క్రైమ్ పై, రిసెప్షన్ డ్యూటీస్ లపై సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. నూతన పోలీస్ స్టేషన్ ల ద్వారా ప్రజలకు మరింత అందుబాటులో ఉంటూ సమస్యలు మరింత తొందరగా పరిష్కారమయ్యే అవకాశం ఏర్పడింది. ప్రజలకు నమ్మకం భరోసా కలిగే విధంగా విధులు నిర్వహిస్తామని సీపీ తెలిపారు.



# గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి మరణం బాజాపాకు తీరని లోటు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జూన్ -13: విమాన ప్రమాదంలో చనిపోయిన ప్రయాణికులకు మరియు హాస్టల్ విద్యార్థులకు అశ్రు నివాళులు గుజరాత్ లోని అహ్మదాబాద్ లో జరిగిన విమాన ప్రమాదంలో చనిపోయిన మాజీ ముఖ్యమంత్రి విజయ రూపానీ కి, అందులో ప్రయాణిస్తూ చనిపోయిన ప్రయాణికులకు అలాగే ప్రమాదంలో చనిపోయిన హాస్టల్ విద్యార్థులను స్మరిస్తూ పెద్దపల్లి బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో జండా చౌరస్తాలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. బిజెపి నాయకులు మాట్లాడుతూ నిన్న గుజరాత్ లోని అహ్మదాబాద్ నుండి 242 మంది ప్రయాణికులతో లండన్‌కు వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానం ,విమానాశ్రయం నుండి బయలుదేరిన కొద్ది క్షణాల్లోనే కూలిపోయింది. ఒకరు మినహా అందులోని ప్రయాణికులందరూ చనిపోవడం జరిగింది. కూలిన విమానంలో. గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ. కూడా చనిపోవడం జరిగింది. వారి అకాల మరణం బిజెపి పార్టీ కి బిజెపి కార్యకర్తలకు చేదువార్త. ఓ శ్రేష్ఠ నాయకుడిని, ప్రజల సేవకు అంకితుడైన మహానుభావున్ని దేశం కోల్పోయింది. ఆయన నేతృత్వంలో గుజరాత్ అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగింది. స్వచ్ఛత, పారదర్శకత, ప్రజాభిముఖ పాలనకు ఆయన నిలువెత్తు నిదర్శనం అన్నారు. విమాన ప్రమాదంలో చనిపోయిన గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ రూపానికి మరియు ఆ విమాన ప్రమాదంలో చనిపోయిన ప్రయాణికులకు అలాగే హాస్టల్లో విద్యార్థులకు పెద్దపల్లి భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పిస్తున్నాము అన్నారు. అలాగే చనిపోయిన వారి కుటుంబాలకు పెద్దపల్లి బిజెపి పక్షాన ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరుగుతున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రమేష్ తంగేడ రాజేశ్వరరావు కావేటి రాజగోపాల్ ఎర్రోళ్ల శ్రీకాంత్ గుడ్ల సతీష్ మామిడి ఉమేష్ శ్రీకాంత్ బొడ్డుపల్లి కుమారస్వామి బొడ్డుపల్లి సంపత్ రేండ్ల వేణు గదాసి సతీష్ సోడా బాబు బాలసాని రాజేశం బొడ్డుపల్లి అంజి షిండే శివ సాయి మధుకరన్ భగవత్ పలువురు పాల్గొన్నారు.

# ఎంపీ యుపిఎస్ రుద్రసముద్రం లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బడిబాటలో భాగంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమము ఎం పి యు పి ఎస్ రుద్ర సముద్రము పాఠశాలలో గౌరవనీయులైన మండల విద్యాధికారి ఎంఈఓ అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో చిన్నారి విద్యార్థులతో చేపించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి హేమలత మరియు ఉపాధ్యాయులు ఆంజనేయులు రాంకిరణ్ వరుణ్ కుమార్ దివ్య జ్యోతి మంజులత ప్రమీల మరియు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు సర్పంచ్ అంగన్వాడీ టీచర్స్ ప్రముఖులు అందరూ యువకులు సంఘ నాయకులు పాల్గొనడం జరిగినది

## పొగాకు కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలి
## డిప్యూటీ తాసిహల్దార్ కు రైతు సంఘాల నాయకుల వినతి

నల్ల బర్లి పొగాకును కొనమని ఈ సంవత్సరం ఫిబ్రవరి నుంచి అనేక ఉద్యమాలు, ధర్నాలు నిర్వహించగ మొదట కంపెనీల చేత కొనిపిస్తామని చెప్పి చివరకు ప్రభుత్వమే మార్కె ఫెడ్ ద్వారా మంచి పొగాకును12 వేలకు, రెండో రకం పొగాకును 6 వే లకు కొంటామని చెప్పి మూడు నెలలు అయిన ఇంత వరకు కొనుగోలు ప్రారంభించ లేదని నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజ మోహన్ రావు శుక్రవారం అన్నారు. స్థానిక మండల కార్యలయం వద్ద రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖమంత్రి, ముఖ్యమంత్రి, అధికారులు సైతం కొనుగోలు ప్రారంభించే లాగా చర్యలు తీసుకుంటా మని ఎప్పటి కప్పుడు చెబుతూ కాలయా పన చేస్తున్నారే గాని ఎక్కడ సక్రమంగా ఒక క్వింటా పొగాకు కొన్నది లేదన్నారు. ఇది పొ గాకు రైతులను మోసం చేయటమే నన్నా రు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైందని దానికి అనుగు ణంగానే వర్షం పడుతుందని పొగాకు రైతులు పొగాకు కాపాడలేక వదిలేసి స్థితికి వచ్చేటట్లు ప్రభుత్వం చేసిం దని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీలు కొనకపోతే ప్రభుత్వ కొంటుందనిచెప్పి మూడు నెలలు కావస్తుందన్నారు. గత రెండు వారాలు క్రితం మార్ఫెడ్ ద్వారా ప్రధాన సెంటర్లలో ఉన్న మార్కెట్ యార్డులలో పొగాకు కొనుగోలు ప్రారం భిస్తామని చెప్పి గత నాలుగు ఐదు రోజుల క్రితం మంచి రోజని నామ మాత్రంగా కొనుగోలు చేసి చేతులు దులుపు కున్నరన్నారు. నాయకులు అధికారులు స్పందించి న్యాయమైన ధరకు ద్వారా వెంట నే కొనుగోలు ప్రారంభించి ఉన్న పొగాకు మొత్తం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరండిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వర రావుకు వినతి పత్రం ఇచ్చారు. దీనికి స్పం దించిన ఆ యన వెంటనే ఇది ఉన్నతా ధికా రులు దృష్టికి తీసుకెళ్తా నన్నారు. ఈ కార్యక్ర మంలో తాళ్లూరి బాబురావు, పేరుబోయిన వెంకటేశ్వర్లు, టీ. ప్రతాపరెడ్డి రైతులు తదితరులు పాల్గన్నారు.

## లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం : ఆర్డిఓ కేశవ నాయుడు

నగరంలోని స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీఓ కేశవ నాయుడు అధ్యక్షతన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం డివిజనల్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం గురించి గ్రామ స్థాయిలో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులకు మొదటిగా అవగాహన కల్పించాలని వారి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సదరు చట్టం పై అవగాహన కల్పించాలని ఆయన కోరారు. అలాగే లింగ నిర్ధారణ కు పాల్పడే స్కానింగ్ సెంటర్ లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని డిఖాయి ఆపరేషన్స్ నిర్వహించి లింగ నిర్ధారణకు పాల్పడేటువంటి డాక్టర్లను, చట్టాన్ని ఉల్లంఘించిన ఆసుపత్రి వారిని శిక్షించాలని ఆదేశించారు ఇదే సమయంలో నిపుణులైన డాక్టర్ల సూచనలు ప్రిస్క్రిప్షన్ లేకుండా అబార్షన్స్ కు సంబంధించిన మందులు అమ్మే మందులు షాపులను గుర్తించి వాటి పై కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సమావేశంలో పాల్గొన్న డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమాన్ కు సూచించారు. అలాగే తనిఖీలు నిర్వహించవలసినదిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ సరోజన ఆసుపత్రి డాక్టర్ పార్వతి గైనకాలజిస్ట్ మాట్లాడుతూ..అబార్షన్లకు మందులు వేసుకుని గవర్నమెంట్ ఆసు పత్రులకు చివరి నిమిషము నకు వచ్చి గర్భస్రావం అవుతున్నారని ఆర్డిఓ కి వివరించారు. ఎవరైతే గర్భస్రావం మాత్రలు మందుల షాపులలో తీసుకుంటారో ఆ షాపులపై ఆకస్మిక దాడులు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పార్వతి గైనకాలజిస్ట్,డాక్టర్ శంకర్ నాయక్ పీడియాట్రీషన్, డాక్టర్ శ్రావణి పేథాలజిస్ట్, డాక్టర్ దుర్గేష్ ఆర్డిటి, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ హనుమన్న, డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ ఓ గంగాధర్ ,కే శాంతి లాల్ సిఐ, ఎన్జీవో రెడ్స్ అనిత, డి ఐ వీఆర్వో ప్రభావతి, ఐసిడిఎస్ సంధ్యారాణి, మానిటరింగ్ కన్సల్టెంట్ ఎం ఆషారాణి, సి వెంకటేష్ డిప్యూటీ హెచ్ఈఓ పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు తీర్పు చంద్రబాబుకు చెంపపెట్టు.
## ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేలా సుప్రీంకోర్టు వ్యాఖ్యలు

సాక్షి కార్యాలయాలపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి.

రాష్ట్రంలో ఏడాదిగా కొనసాగుతున్న నియంత పాలన

వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ విషయంలో సుప్రీం కోర్టు తీర్పు సీఎం చంద్రబాబుకు చెంపపెట్టు అని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. సాక్షి టీవీ డిబేట్‌లో విశ్లేషకులు వ్యాఖ్యలు చేస్తే కొమ్మినేనిపై కేసు ఎలా పెడతారంటూ సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించిందని, ఇది ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడమేనని అన్నారు. ఇటీవల డిబేట్‌లో విశ్లేషకుడు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలతో సాక్షికి, సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేనికి ఏ సంబంధం లేకపోయినా.. వాటిని ఆపాదిస్తూ తెలుగుదేశం పార్టీ నేతలు రాష్ట్ర వ్యాప్తంగా అలజడి సృష్టించారని పేర్కొన్నారు. ఇదే సమయంలో మాజీ సీఎం జగన్, ఆయన సతీమణి భారతిపై కూడా దుష్ప్రచారం చేశారన్నారు. కుట్రపూరితంగా వ్యవహరించి రాష్ట్ర వ్యాప్తంగా సాక్షి కార్యాలయాలు పై దాడి చేశారని, తక్షణం వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులు, అక్రమ కేసులతో ఏడాదిగా రాష్ట్రంలో నియంత పాలన సాగుతోందని మండిపడ్డారు. కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టులో కూటమి ప్రభుత్వం కనీస నిబంధనలు పాటించలేదన్న విషయం సుప్రీం కోర్టు తీర్పు ద్వారా స్పష్టమైందని తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న రెడ్ బుక్ రాజ్యాంగానికి ఈ తీర్పు కచ్చితంగా చెంపపెట్టని, కోర్టు తీర్పుతో రాష్ట్ర ప్రభుత్వం చేసింది ముమ్మాటికీ అక్రమ అరెస్టే అని తేలిందని పేర్కొన్నారు

సంపాదకీయం

# పల్లకిలో పెళ్లికూతురు

## (విశ్లేషణ)

నాకు ఎనిమిదేళ్లు ఉన్నప్పుడు ఒకేసారి మా దగ్గరి బంధువుల పెళ్లిళ్లు రెండు వచ్చాయి. అయితే.. రాయపర్తి పెళ్లి సందర్భంగా.. అమ్మ సందూక పోవడం, మళ్లీ దొరకడం గురించి చెప్పుకొన్నాం కదా! ఇప్పుడు మా మేనత్త కూతురి పెళ్లి ముచ్చట్లు.. మేం రాయపర్తి నుంచి వచ్చేసరికే ఇక్కడ ఇందిర వదిన పెళ్లి పనులు మొదలయ్యాయి. ఆడబిడ్డ కూతురి పెళ్లి కదా! మా అమ్మ కొంగు నడుముకు చుట్టి.. వెంటనే పెళ్లి పనుల్లో దిగింది. నాన్న అప్పటికే పూర్తి బిజీగా ఉన్నాడు. అత్తయ్య వాళ్లది బెంగుళూరు టైల్స్ ఇల్లే! అయినా అందంగా ఉండేది. ఇంటి ముందే పందిరి. ఓ పక్క జాజి తీగె, మరోపక్క మల్లె తీగె పాకి.. గుత్తులు గుత్తులుగా పూలుపూసి అందంగా ఉండేది. వదిన పెళ్లికోసం నాన్నే దగ్గరుండి తాటికమ్మలు కొట్టించి.. వాకిలంతా పందిళ్లు వేయించాడు. ఇంటి వెనుకకూడా మొత్తం పందిళ్లే వేసి.. కంది పొరకతో చుట్టూ గోడల్లాగా కట్టారు. వంటలకు వేరే దళ్లు కట్టించారు. వాగులోంచి ఇసుక తెప్పించి ఆ పందిళ్ల కిందే ఓ మూలగా పరిచి.. దాంట్లో వడ్ల గింజలు చల్లారు. రోజూ నీళ్లు చిలకరించడంతో ఆకుపచ్చని వరి మొలకలు వచ్చి.. అక్కడంతా చిన్న వరిచేనులాగా ఉండేది. ఆ ఇసుకలో పొడవునా పెద్ద మట్టికుండలు కొత్తవి తెప్పించి.. అందులో మంచినీళ్లు పోసి, పైన మట్టి కంచుళ్లు (మూతలు) పెట్టారు. అందులో నీళ్లు చల్లగా, తియ్యగా ఉండేవి. ఆ నీళ్లు తాగితే.. మళ్లీ దాహమే వేసేది కాదెందుకో!? ఆ నీళ్లలో ఎవరూ చేతులు పెట్టకుండా ఓ పొడవాటి అల్యూమినియం గంటెతో పోసుకునే ఏర్పాటు ఉండేది. మేము ఎవరమైనా వాటి దగ్గరగా వెళ్లామో.. "ఏయ్ పిల్లగాండ్లూ! ఆ నీళ్లల్ల చేతులు పెట్టి పాడు చెయ్యకుండి" అంటూ వంటచేసే అమ్మగారు పరిగెత్తుకొచ్చేది. విడిదింటికి పెళ్లివాళ్లు రాగానే.. ఆ నీళ్లతోనే నిమ్మకాయలతో షర్బత్ చేసి ఇచ్చారు. ఆ షర్బత్ రుచికి.. అబ్బో! ఇప్పటి ఏ కూల్ డ్రింకూ సరిపోదు.

ఇక ఒకాయన నాలుగు రోజుల ముందే గులాబీ, పసుపు, లేత నీలం, తెలుపు, ఎరుపు, లేత ఆకుపచ్చ రంగు కాగితాలు తెచ్చి ఓ పెద్ద కత్తెరతో అందమైన డిజైన్లు కట్ చేసేవాడు. గోధుమపిండి ఉడకపెట్టి చేసిన లైతో.. దూలాలకూ, వాసాలకూ, చేరెడులకూ (గుమ్మాలకు) అతికించేవాడు. ఆయన కత్తెరను చకచకా తిప్పుతూ హంసలూ, నెమళ్లూ, ఏనుగులూ, ఆకులూ, పువ్వులూ.. ఇలా రకరకాల డిజైన్లు కత్తిరిస్తుంటే, మా క్రాఫ్ట్ సారు కంటే ఈయనే పెద్ద ఆర్టిస్టు అనిపించేది. పిల్లలమంతా ఆయన చుట్టూ కూర్చొని ఏది తెమ్మంటే అది తెచ్చిస్తూ ఉండేవాళ్లం. ఆ పెళ్లిలో ఒక సంఘటన నాకు బాగా గుర్తుంది. పల్లకీకి రకరకాల పూసల హారాలు వేలాడదీసి అందంగా తయారుచేశారు. పెళ్లి అయ్యాక పెళ్లికొడుకు అలిగి విడిదింటికి వెళ్లాడని చెప్పారు. మా వదినను ఫొటోలో గోదాదేవిలా బాగా తయారుచేసి, ఆ పల్లకిలో కూర్చోబెట్టి మోస్తూ తీసుకెళ్లారు. బోలెడు మంది ఆడవాళ్లు, మగవాళ్లు ఊరేగింపుగా బయల్దేరి విడిదింటికి వెళ్లారు. బ్యాండు వాళ్లు దసరా బుల్లోడు పాటలు వాయిస్తుంటే.. పిల్లలమంతా ఆ గుంపులోనే ఎలాగూ ఉంటాం కదా! అక్కడికి వెళ్లాక పెద్దవాళ్లు ఏవో జోకులు వేసుకుని నవ్వుకున్నారు. పెళ్లికొడుకు లేచి మాతోబాటు వచ్చేయబోతుంటే.. వాళ్ల వాళ్లంతా "లేదు.. లేదు.. అమ్మాయి ఒక పాట పాడాల్సిందే! అందాక లేచేదే లేదు" అన్నారు. ఇక పెళ్లికూతుర్ని కూచోబెట్టి అందరూ చుట్టూ చేరారు. "పాడు పాడు" అంటుంటే ఏం పాడుతుంది పాపం!

అయితే.. కావాలనే పాడిందో, ఆ టైంకి ఏమీ గుర్తురాలేదో గానీ.. అందర్నీ ఆశ్చర్యపరుస్తూ ఓ పాటైతే పాడింది. "చీకటిలో.. కారు చీకటిలో.. కాలమనే కడలిలో.. శోకమనే పడవలో.. ఏ దరికో.. ఏ దెసకో.." అంటూ సాగిందా పాట. విన్నవాళ్లంతా ఏమనాలో తెలియక.. అలాగే చూస్తుండి పోయారు. పెళ్లికొడుకు నవ్వుతూ చూస్తుంటే వాళ్ల వాళ్లెవరో.. "ఉంకో పాట పాడమ్మా! పెండ్లి కదా.. అటువంటి పాటలు పాడొద్దు. కొంచెం సంతోషపడే పాటపాడితే బాగుంటది" అన్నారు. దాంతో వదిన గొంతు సవరించుకుని.. "రాజశేఖరా నీపై మోజు తీరలేదురా! రాజసాన ఏలరా!" అని పాడగానే అందరూ ముసిముసి నవ్వులు నవ్వుతూ మురిసిపోయారు. తరువాత మళ్లీ అందరూ పెళ్లికొడుకునూ, పెళ్లికూతురునూ పల్లకిలో కూర్చోబెట్టి ఊరేగింపుతో పెళ్లింటికి తీసుకొచ్చాక భోజనాలు చేశారు. సాయంత్రం అప్పగింతలయ్యాక.. వదిన వెళ్లిపోతుంటే ఆడవాళ్లంతా బాగా ఏడ్చారు. ప్రతివాళ్లూ పెళ్లి కూతురు దగ్గరికి రావడం, ఆమెను కౌగలించుకుని.. "అత్తగారింటికి పోతున్నవా బిడ్డా!" అని ముక్కులు చీదుకుంటూ, కొంగుతో కళ్లు తుడుచుకుంటూ బిగ్గరగా ఏడవడం, పెళ్లి కూతురు కూడా వాళ్లతోబాటు ఏడవడం, ఇదంతా పెళ్లికొడుకు బిత్తరపోయి చూడటం. ఇప్పట్లా వధూవరులు పెళ్లిలోనే మాట్లాడుకోవడం అప్పుడుండేది కాదేమో మరి.. ఆయన కూడా పెళ్లికూతుర్ని ఊరుకుంచే ప్రయత్నమేదీ చేసినట్టు కనిపించలేదు. ఏదో విధంగా పెళ్లి కూతురు తనంత తానే దుఃఖాన్ని ఆపుకొని కొంచెం తేరుకునేసరికి.. పక్కింటి వాళ్లో, పాలు పోసేవాళ్లో, పిండిగిర్నీ వాళ్లో, కిరాణా కొట్టు వాళ్లో ఎవరో ఒకరు వచ్చి.. "పోతున్నవా తల్లీ!" అని మళ్లీ ఏడిపించడం.. పెళ్లి కూతురు ఏడ్చేసరికి "ఊకో అమ్మా.. ఆడిపుటుక పుట్టినాక తప్పుతదా! అత్తగారింటికి పోవలసిందే! ఇగ నీ చిన్నప్పటి ఆటలు, పాటలు అన్నీ బంద్. గా వాళ్లు ఎట్ల జెబితే గట్ల ఇనాలె!" అంటూ మళ్లీ రెచ్చగొట్టి ఏడిపించేది. మొత్తానికి పెళ్లి బృందం బస్సు ఎక్కి వెళ్లిపోయేటప్పుడు బ్యాండ్ వాళ్లు దసరా బుల్లోడులోని 'చేతిలో చెయ్యేసి చెప్పు బావా!' పాట పాడటం మాత్రం మర్చిపోలేదు.

# సొమ్ముల పెట్టె దొరికెరా..

నేను ఎనిమిదేళ్ల పిల్లగా ఉన్నప్పుడు మా కజిన్ పెళ్లికోసం రాయపర్తి వెళ్లాం. ఆ ప్రయాణంలోమా అమ్మ సందూక మిస్ అయ్యింది. బస్సు దిగేటప్పుడు అమ్మ బ్యాగు పట్టుకుని దిగితే.. పైనున్న పెట్టెను నర్సి తీసుకొచ్చాడట. ఇంటికి వచ్చాక తెలిసింది.. అది మనది కాదని. ఇక అందరూ నర్సిని.. "ఏంది పిలగా! గది తెల్వలేదా?! పదహారేండ్ల పిలగానివి. ఎందుకొచ్చినట్టు? పెట్టె సరిగ్గ దింపుకోవద్దా? గిప్పుడు చూడు, అండ్ల ఉన్నవి ఎవరు తెచ్చిస్తరు? నువ్వు తెస్తవా?" అని నేరం అతనిదేనని నిర్ధారించారు. "వాడెవడో వానిపెట్టె మీరు దింపుకోని ఇటు రాంగనే.. వాడుకూడా మజ్జల ఎక్కడ్నో దిగిపోతె అయిపాయె! మీరు ఎతికినా వాణ్ని ఎక్కడ దొరుకబడ్తరు?!" అని మరో అపశకున పక్షి అనడం.. ఇలా ఎవరికి తోచింది వాళ్లు మొదలుపెట్టారు. దాంతో అమ్మకు బాగా ఏడుపు వచ్చింది. ఆ పెట్టెలోనే అమ్మ పట్టుచీరలు, మా కొత్త బట్టలతోబాటు నగలన్నీ ఉన్నాయి మరి. అంత నిస్సహాయతలోనూ.. "నర్సిగాడినేం అనకండి. వాణి తప్పేమున్నది. నేనే చూసుకుంటే అయిపోయేది" అన్నది. మా అత్తమ్మ వచ్చి కూడా ఏం చేయాలో ఏం చెప్పాలో తోచక.. "ఏం కాదులేవే శకుంతలా! నా బట్టలు కట్టుకుందువు. నువ్వు ముందుగాల మొహం కడుక్కోని చాయ్ తాగు" అన్నది. అక్కడున్న వాళ్లందరికీ మంచి టాపిక్ దొరికినట్టయి.. తమ తెలివితేటలతో రకరకాల ఊహాగానాలు చేసి చక్కటి స్క్రీన్‌ప్లేతో వివరించడం, చర్చించడం చేశారు. కాసేపటికి పెళ్లి కూతురు తండ్రి భద్రాద్రి మామయ్య (మేము ఆయన్ని రాయపర్తి మామయ్య అనేవాళ్లం) పెళ్లి పనుల్లో ఉన్నవాడల్లా వచ్చి.. "ఏం గాదు! నేను పొయ్యి ఎట్లనన్న వాణ్ని పట్టుకొని.. నీ పెట్టె నీకు తెచ్చిస్త! నువ్వు భయపడకు చెల్లే!" అని.. అందరితోటి "మీరంత చుట్టుచేరి దాన్ని ఏడిపిస్తున్నరా! ఏం గాదు, రేపు పొద్దున సూర్యుడు పొడిచే లోపల నేను తేకుంటె.. నా పేరు తీసి వేరే పేరు పెట్టుకుంట" అని అందర్నీ నవ్వించాడు.

వెంటనే తన పరపతిని ఉపయోగించి ఖమ్మంకు ట్రంక్‌కాల్ బుక్‌చేసి బస్‌స్టాండుకు ఆ బస్సులో పెట్టె సంగతి సమాచారం అందించాడు. పోలీసులకు కూడా చెప్పి ఉంచాడు. ఆ పెట్టెలో ఏమేం ఉన్నాయో అమ్మను అడిగితే.. అమ్మ ఆ బాధలో, కంగారులో వెంటనే ఏమీ చెప్పలేక పోయింది. దాంతో సూర్యం చిన్నాన్న (మా అమ్మకు మేనమామ కొడుకు.. కానీ, అక్కా %-% తమ్ముళ్లలా పెరిగారు) తనకు గుర్తున్నవన్నీ చెప్పాడు. మొత్తానికి మామయ్య తన కూతురు పెళ్లి ఆ మర్నాడు ఉన్నా, కొన్ని పనులు వేరేవాళ్లకు అప్పజెప్పి వెంటనే.. వీళ్లు తెచ్చిన సందూక తీసుకొని జీపులో బయల్దేరి ఖమ్మం వెళ్లాడు. అప్పటికే బస్సు ఖమ్మంలో ఆగగానే కంట్రోలర్ బస్సు దగ్గర రెడీగా ఉన్నాడట. మా పెట్టె తీసుకుని అతనెవరో దిగబోతుంటే ఆపి.. "ఈ పెట్టె గురించి తారుమారైందని కంప్లయింట్ ఒచ్చింది. మీరు కొంచెం సేపు ఆగండి" అన్నాడట. "ఎందుకైతది? ఈ సందూక నాదే!" అన్నాడట అతను. "అయితే అండ్ల ఏమున్నయో చెప్పండి! వేరేవాళ్లు గూడ ఒస్తున్రు. వాళ్లు ఒచ్చినంక వాండ్లనుగూడ అడుగుతం. మీ ఇద్దరి ముంగటనే పెట్టె పలగ్గొట్టి చూద్దాం. ఎవరు చెప్పింది కరెక్ట్ అయితె వాళ్లకు ఇచ్చేస్తం!" అన్నాడట కంట్రోలర్. ఆ ప్రయాణికుడు కొంచెంసేపు గునిసి.. "మొదలు వాళ్లు చెప్పనియ్యండి" అన్నాడట.

ఈలోగా మామయ్య వెళ్లడం.. తను పట్టుకెళ్లిన లిస్టు ఇవ్వడం చేసేసరికి ఇద్దరు పోలీసులు కూడా వచ్చారట. అతడు మొదట తన దాంట్లో డబ్బు ఉందని అన్నాడు గానీ.. పోలీసులను చూసి మారు మాట్లాడకుండా తన పెట్టె తీసుకుని వెళ్లిపోయాడు. సహాయం చేసినందుకు వాళ్లకు మామయ్య దావత్ (ఇప్పటి రోజుల్లో ట్రీట్) ఇచ్చి.. ఆ మధ్యరాత్రి పెట్టె తీసుకుని విజయవంతంగా ఇంటికి వచ్చాడు. ఆ మర్నాడు మామయ్య.. "చూసిన్రా.. ఏడు సముద్రాల అవతల ఉన్నా సరే, సూర్యోదయం లోపల సందూక పట్టుకొని ఒస్తానన్నానా లేదా?! ఏం లాభం.. ఈ దేశపు మహారాజు అర్ధరాజ్యం, అందమైన రాజకుమారిని ఇస్తానని ఇంకా ఒస్తులేదేంది?!" అని తన సహజ ధోరణిలో అందర్నీ నవ్వించాడు. "చాలు.. సంబడం! బిడ్డ పెండ్లి చేసుకుంట అవ్వేం మాటలు?!" అని జానకి అత్తమ్మ చురచురా చూసింది. "లేకపోతే.. మా చెల్లెలి ఆభరణముల పేటిక పోవుటయా?! అదియునూ నేనుండగానే ?!" అని మామయ్య ఇంకా నవ్వాడు. పెళ్లిలో కూడా ఎవరో ఒకరు.. "నీ పెట్టె పోయిందటగద !" అని అమ్మను అడుగుతూనే ఉన్నారు. అమ్మ ఓపిగ్గా.. "అవును! పోయి భద్రాద్రి అన్నయ్య వల్ల దొరికింది" అని చెబుతూనే ఉంది. ఆ పెళ్లి మహా వైభవంగా జరిగింది. మధ్యాహ్నం భోజనాల తాలూకూ ఆఖరి బంతి అయ్యేసరికి రాత్రి భోజనాల వేళయ్యి వండేవాళ్లు, వడ్డించేవాళ్లు తీరిక లేకుండా పని చేస్తూనే ఉన్నారని చెప్పుకొన్నారు. పిల్లలమంతా పెళ్లి కూతురైన మా వదిననూ, పెళ్లి కొడుకునూ, ఆ పెళ్లి తంతునూ చూస్తూనే ఉన్నాం తప్ప.. ఆటలాడుకోవడానికి కూడా వెళ్లలేదు. ఆ పెళ్లిలోనూ, ఆ తరువాత వారం రోజులకే మా ఊళ్లో జరిగిన మా మేనత్త కూతురి పెళ్లిలోనూ బ్యాండ్ వాళ్లు మొత్తం 'దసరా బుల్లోడు' పాటలే వాయిస్తూ హోరెత్తిస్తుంటే.. వింతగా అనిపించింది.

# కాళేశ్వరాన్ని పునరుద్ధరిస్తేనే మనకు భవిష్యత్తు



మానవ మనుగడకు కావాల్సినవి ప్రధానంగా గాలి, నీరు.సకల జీవకోటికి ప్రాణాధారమైన నీటి కోసం దేశాలు, రాష్ట్రాలు, ప్రాంతాల మధ్య యుద్ధాలూ జరుగుతున్నాయి. ఆ నీటి కోసం జరిగిన ఉద్యమ ఫలితంగానే తెలంగాణ ఏర్పడింది. తెలంగాణ చరిత్రను ఒకసారి పరికించి చూస్తే నాడు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దుర్భరంగా ఉండే ది. ఒకవైపు కులవృత్తులు కనుమరుగైపోయి, మరోవైపు నీటి వసతి లేక రైతులు కరువు కోరల్లో చిక్కుకున్నారు. ఆకలి కేకలతో తెలంగాణలో బతుకలేక, చావలేక ఎన్నో కుటుంబాలు వలసెల్లిపోయాయి. కొంతమంది రైతులు ఉన్న ఊరిని, కన్న తల్లిని విడిచిపోలేక ఎడాపెడా బోర్లు వేసి అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఒకప్పుడు తెలంగాణ అంటేనే కరువు.. రైతు ఆత్మహత్యలు.. వలసలకు కేరాఫ్ అడ్రస్. అలాంటి తెలంగాణ రూపురేఖలు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో పూర్తిగా మారిపోయాయి. నేడు చెరువులు మత్తళ్లు దుంకుతున్నాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. భూగర్భ జలాలు పెరిగాయి. ఇదంతా కాళేశ్వరం పుణ్యం కాదా! తెలంగాణలో నేటికీ మెజారిటీ ప్రజలు వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయానికి మూలమైన నీటి కోసం ఒక భారీ ప్రాజెక్టు నిర్మించడం తప్పా? అయినా తెలంగాణ ఉద్యమ నేపథ్యమే నీళ్లు, నిధులు, నియామకాలు. ఈ నీళ్ల సమస్య స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుంచి తెలంగాణకు జీవన్మరణ సమస్యలా తయారైంది. అలాంటి సమస్యను కేసీఆర్ తరిమికొట్టారు. తెలంగాణ ఏర్పాటుతో మన నిధులు మనకు దక్కాయి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో నీళ్లూ దక్కాయి. అయితే, ఈ ప్రాజెక్టుపై మొదటినుంచీ కొందరు విష ప్రచారం చేస్తుండటం హేయం. సాధారణంగా నీరు ఎక్కువగా ఎక్కడైతే లభ్యమవుతుందో అక్కడే ప్రాజెక్టులు నిర్మిస్తారు. నది జన్మస్థానం నుంచి ఎంత కిందికి వెళ్తే అంత నీటి లభ్యత ఉంటుందనేది జగమెరిగిన సత్యం. జన్మస్థానం నుంచి నది కిందికి పయనించే కొద్ది ప్రవాహ మార్గంలో ఉపనదులు, వాగులు, వంకలు, కాలువలు, పాయలు కలుస్తుంటాయి. అందుకే డిజైన్‌ను మార్చి, ప్రస్తుత ప్రాంతంలో ప్రాజెక్టును కట్టాల్సి వచ్చింది. ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు కాస్ట్ బెనిఫిట్ రేషియో గురించి చూద్దాం. ఈ కాస్ట్ బెనిఫిట్ రేషియోను అసలు ఎలా చూడాలి? అసలు ఏ రంగంలో చూడాలి? మానవాళికి తాగునీరు అందించే విషయంలో చూడాలా? లేదా మానవ మనుగడకు అవసరమైన ఆహారాన్ని అందించే వ్యవసాయరంగానికి కావలసిన నీళ్లను ఇవ్వడంలో చూడాలా? పారిశ్రామికరంగానికి నీళ్లను అందించి, ఉద్యోగాలు కల్పించినందుకు చూడాలా? అసలు ఏ రంగంలో చూడాలి? ఈ విషయమై మేధావులకు అవగాహన లేకపోతే ఎలా? ఇంకా నేడు కొంతమంది కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారు. అదేమిటంటే.. ఒకవేళ కాళేశ్వరం ప్రాజెక్టు లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చినట్టయితే నేడు పంపుసెట్లు ఎందుకు పెరిగాయని ప్రశ్నిస్తున్నారు. తెలంగాణలో పంపుసెట్లు గతంలో కంటే పెరిగాయనేది వాస్తవం. దానికి ప్రధాన కారణం భూగర్భజలాల పెరుగుదల, నాణ్యమైన విద్యుత్తు సరఫరా. భూగర్భజలాలు పెరగడానికి ప్రధాన కారణం కాళేశ్వరం. మరొక ప్రశ్న ఏమంటే.. గత ఖరీఫ్ సీజన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు వాడకపోయినా రికార్డు స్థాయిలో వడ్లు పండాయని చెప్తున్నారు. అదే రికార్డు పంట గత రబీ సీజన్‌లో ఎందుకు పండలేదు. ఎందుకంటే, కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లను ఖరీఫ్ కంటే రబీ సీజన్‌లో ఎక్కువగా వాడుతాం. ఇంకొక ముఖ్య విషయం ఏమిటంటే.. ఖరీఫ్‌లో వరి మాత్రమే ఎక్కువగా పండిస్తాం. అదే రబీ సీజన్‌లో వరితో పాటు అన్ని రకాల పంటలు పండిస్తాం. ఈ వాస్తవాలను గ్రహించాలి. ఇప్పటికైనా రాజకీయ నాయకులు, మేధావులు కాళేశ్వరం ప్రాజెక్టు మీద అవాకులు చెవాకులు పేలడం మానుకోవాలి. అర్ధసత్యాలు వల్లె వేయడం మాని కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణకు సమాయత్తం కావాలి. అప్పుడే తెలంగాణ రైతాంగానికి భవిష్యత్తు ఉంటుంది.

# పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు'



పట్టుగొమ్మలు'పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు' అని మహాత్మాగాంధీ అన్నారు. పల్లెలు అభివృద్ధి సాధిస్తేనే దేశాభివృద్ధి సాధ్యం. అక్షరాస్యత, పరిశుభ్రత, స్వచ్ఛత, మద్యానికి దూరంగా ఉండటం, మౌలిక వసతులు కల్పన ద్వారా గ్రామాలు త్వరగా అభివృద్ధి సాధిస్తాయి. ఈ గ్రామానికి మూడు వైపుల నుంచి రెండు లైన్ల రోడ్లు, రోడ్లకిరువైపులా చెట్లతో గ్రామంలోకి స్వాగతం పలుకుతున్నట్టుగా ఉంటుంది. గత ఎనిమిదేండ్లుగా నా పరిశోధనలో ఈ గ్రామం అన్నిరంగాల్లో స్వయం సమృద్ధి సాధించి మిగతా గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నది. ఈ గ్రామం మత సామరస్యానికి పుట్టినిల్లు. ఈ గ్రామ జనాభా సుమారు 5,000, ఓటర్ల సంఖ్య సరిగ్గా 2400. సామాజిక వర్గాల వారీగా కుటుంబాలు ఎస్టీ: 5, ఎస్సీ: 230, బీసీ: 630, ఓసీ: 65, ముస్లిం మైనారిటీ: 40. ఈ గ్రామ రెవెన్యూ రికార్డుల ప్రకారం భూమి విస్తీర్ణం 4,192 ఎకరాలు. ఈ గ్రామ పంచాయతీ పరిధిలో సుమారు 3,300 ఎకరాల భూమి ఉన్నది. ఒక కుమ్మరి సామాజిక వర్గం తప్ప అన్ని కులాల వారు, అన్ని మతాల వారున్నారు. ఇదీ స్థూలంగా ఆ గ్రామ స్వరూపం. ఆ ఊరి పేరు తునికి ఖల్సా, మండలం వర్గల్, జిల్లా సిద్దిపేట. 1950, మే 21 వరకు ఈ గ్రామాన్ని తునికి అనే పేరుతో పిలిచేవారు. ఈ ప్రాంతంలో తునికి ఆకు (బీడీలు చేసే ఆకు) ఎక్కువగా లభించడంతో తునికి అనే పేరు వచ్చినట్టు చెప్తారు. ఖల్సా అనగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యక్షంగా కలిగి ఉన్న భూములని అర్థం. ఈ గ్రామంలో ఇప్పటికి దాదాపు 500 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది. (ఖల్సా అంటే స్వచ్ఛమైనది.) 1950, మే 22 నుంచి ఈ గ్రామాన్ని తునికి ఖల్సాగా ప్రభుత్వం పేరు మార్చింది. ఈ గ్రామం చుట్టుపక్కల తునికి పేరుతో తునికి మక్త, తునికి బొల్లారం గ్రామాలున్నాయి. ఈ గ్రామం నెహ్రూ ఓఆర్ఆర్‌కు 20 కిలోమీటర్ల దూరంలో, రాజీవ్ రహదారికి 6 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఇక్కడ అన్నిరకాల రాజకీయ పార్టీలున్నాయి. ఇక్కడి వ్యవసాయ భూములు స్థానికులకు 1,113 ఎకరాలు, స్థానికేతరులకు 1,203 ఎకరాలున్నాయి. భూమి ఉన్న కుటుంబాల సంఖ్య 534, భూమి లేని కుటుంబాల సంఖ్య 396. సామాజిక వర్గాల వారీగా భూమి ఉన్న కుటుంబాల వివరాలు: ఎస్టీ: 0, ఎస్సీ: 135, బీసీ: 363, ఓసీ: 36, మైనారిటీ: 25. ఇక్కడి ప్రజలందరూ వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. ఇక్కడికి వంటిమామిడి కూరగాయల మార్కెట్ దగ్గరగా ఉండటంతో ఆధునిక పద్ధతిలో కూరగాయలు సాగుచేస్తారు. కూరగాయలు, ఆకుకూరలు, వరి, ఆలుగడ్డ ఇక్కడి ప్రధాన పంటలు. ప్రధాన సాగునీటి వసతి బోర్లు, చెరువు కుంటలు. కొండపోచమ్మ రిజర్వాయర్ నిర్మాణంతో ఇక్కడ భూగర్భ జలాలు పెరిగాయి. కూరగాయలు పండించడంతో ఇక్కడ రైతు, రైతు కూలీలకు నిత్యం పని దొరుకుతున్నది. రైతులకు, రైతు కూలీలకు చేతిలో ఎప్పుడూ డబ్బులుంటాయి. సుమారు 32 జతల ఎడ్లు, 46 ట్రాక్టర్లు, 19 ట్రాలీ ఆటోలు, 5 ప్యాసింజర్ ఆటోలు, 21 కార్లు, దాదాపు ప్రతి ఇంటికి ఒక సైకిల్ మోటార్ ఉన్నాయి. చాలామందికి పాలిచ్చే బర్రెలున్నాయి. 80 శాతం మంది అక్షరాస్యులే. ఇంత పెద్ద గ్రామంలో ఒక హోటల్, ఒక స్వీట్‌షాప్, ఐదు బెల్ట్ షాపులు మాత్రమే ఉన్నాయి.

యువత కూడా వ్యవసాయం పనులు, రకరకాల కంపెనీలలో ఎవరి పనులకు వారు వెళ్లిపోవడం మూలంగా ఇక్కడ ఆరోగ్యకరమైన వాతావరణం ఉన్నది. ఇక్కడి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటున్నది. తక్కువ మంది ప్రభుత్వ ఉద్యోగులున్నారు. రెండు కుటుంబాలు మినహా దాదాపు అన్ని కుటుంబాలు వారి స్తోమతకు తగ్గట్టుగా అవసరాలు తీర్చుకునే స్థితిలో ఉన్నారు. ఇక్కడ పంచాయితీలు చాలా తక్కువ. చిన్న, చిన్న పంచాయితీలను కూడా గ్రామ పరిధిలో పరిష్కరించుకుంటారు. పోలీస్ స్టేషన్ వరకు ఈ గ్రామస్థులు పోరు అంటే అతిశయోక్తి కాదు. రాజకీయాలు, రాజకీయ పార్టీలు ఎన్నికల వరకే, ఎన్నికల తెల్లారి చాలా ఆత్మీయంగా కలిసి ఉంటారు. ఈ గ్రామం వర్గల్ మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఈ గ్రామ పంచాయతీలో 12 వార్డులున్నాయి. గ్రామ పంచాయతీలో 9 మంది సిబ్బంది పనిచేస్తారు. ఒక ట్రాక్టర్ ఉన్నది. గ్రామం ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంటుంది. ఐదు వాటర్ ట్యాంకులు, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ, వంటగ్యాస్ కనెక్షన్ ఉన్నది. వ్యక్తిగత మరుగుదొడ్లున్నాయి. ఇక్కడ ఎక్కువగా ఆర్‌సీసీ ఇండ్లున్నాయి. ఈ ఊరు మాంసం విక్రయాలకు పేరుగాంచింది. గ్రామంలోని ప్రతి వీధికి సూచిక బోర్డులను ఏర్పాటుచేశారు. పార్కు, పార్కులో తెలంగాణ తల్లి, బతుకమ్మ విగ్రహాలు, జాతీయ జెండా ఉన్నది. గ్రామంలో చాలామంది జాతీయ నాయకుల విగ్రహాలున్నాయి. ఈ గ్రామంలో నూతన పంచాయతీ భవనం, జాతీయ బ్యాంకు, కరెంటు సబ్‌స్టేషన్, శ్మశానవాటిక, హైస్కూల్, ప్రైమరీ స్కూల్, అంగన్వాడీ కేంద్రం, ప్రైవేట్ పాఠశాల, రైతువేదిక, గ్రామ దేవతలు, అన్ని కులాలకు చెందిన పెద్ద పెద్ద దేవుని గుళ్లు, మసీదులున్నాయి. ఏటా ఏదో ఒక కులంవారు వారి వారి కులదేవతలకు పెద్ద ఎత్తున పండుగలు చేస్తారు. ఊరు నిండా సిమెంట్ రోడ్లు. గత ప్రభుత్వంలో 98 డబుల్ బెడ్‌రూంలు కట్టి అర్హులకు అందజేశారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా/ చేయూత పింఛన్ల వంటి పథకాలతో పాటు వృద్ధాప్య పింఛన్లు 179, వితంతు పింఛన్లు 184, వికలాంగుల పింఛన్లు 36, బీడీ వర్కర్స్ పింఛన్ 18, ఒంటరి మహిళల పింఛన్లు 9 మందికి వస్తున్నది. అటు వ్యవసాయం, ఇటు కంపెనీలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల మూలంగా ప్రజల చేతిలో డబ్బులాడుతున్నాయి. గత ఎనిమిదేండ్ల నా పరిశోధనలో ఈ గ్రామం స్వయం సమృద్ధి సాధించి ఆర్థికపరమైన ఇబ్బందులకు గురికాకుండా ఉన్నది. గత పదేండ్లుగా ఒక రైతు, ఇద్దరు రైతుకూలీలు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ గ్రామంలో ప్రస్తుతం ఒక ఎకరా భూమి ధర రూ. ఒక కోటి పైన పలుకుతున్నది. పనిలో, సమష్టి నిర్ణయాలలో, గ్రామాభివృద్ధిలో ఈ గ్రామం మిగతా గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నది.

# ప్రజల ప్రాణాలతో 'రసాయన' చెలగాటం

బ్రెజిల్‌లో జూన్ 3వ తేదీన 11వ బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరంలో వాతావరణ సంక్షోభంపై జరిగిన సెమినార్‌లో భారత్ తరపున ఎంపీ బైరెడ్డి శబరి అద్భుతంగా ప్రసంగించారు. 1970లో చిప్కో ఉద్యమాన్ని ప్రపంచం ముందుంచి, పర్యావరణ పరిరక్షణ కోసం భారత్ చేస్తున్న కృషిని బ్రిక్స్ దేశాలకు వివరించారు. కానీ, ఆమె ప్రసంగానికి కొన్ని గంటల ముందు జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద ధన్వాడలో తెలంగాణ ప్రభుత్వం పర్యావరణ విధ్వంసానికి పాల్పడింది. బహుశా ఈ ఘటన గురించి తెలిసి ఉంటే, ఆమె అలా ప్రసంగించేవారు కాదు. పర్యావరణం కాలుష్య భరితంగా మారుతున్న ప్రస్తుత కాలంలో వినాశనానికి దారితీస్తున్న అంశాలపై చర్చించుకోవాల్సిన బాధ్యత ఆరోగ్యవంతమైన జీవన మనుగడను కోరుకునేవారిపై ఉన్నది. చట్టాలను రూపొందించే స్థానాల్లోకి పారిశ్రామికవేత్తలు రావడంతో పర్యావరణ చట్టాలు వారికి చుట్టాలుగా మారిపోయాయి. అభివృద్ధి మాటున జరుగుతున్న పర్యావరణ విధ్వంసం గురించి తెలుసుకోకపోతే సకల జీవరాశుల భవిష్యత్తు తరాలను ప్రమాదంలోకి నెట్టినవారవుతాం. అభివృద్ధికి నోచుకోని,ఆర్థికంగా, విజ్ఞానపరంగా వెనుకబడిన ప్రాంతాలపై కార్పొరేట్ల కన్ను ఎప్పుడూ ఉంటుంది. సహజ వనరులు సమృద్ధిగా ఉన్న తెలంగాణలోని ఉమ్మడి పాలమూరు, ఏపీలోని కర్నూల్ జిల్లాల పరిధిలో ఉన్న తుంగభద్ర, కృష్ణా నదుల తీరం వెంట ఫ్యాక్టరీలను నెలకొల్పుతూ పాలకులే పర్యావరణ పరిరక్షణ చట్టాలను తుంగలో తొక్కుతున్నారు. పారిశ్రామికవేత్తలు రాజకీయ నాయకుల అవతారమెత్తడంతో పర్యావరణం మరింత ప్రమాదంలోకి జారుకుంటున్నది. తమ అభిప్రాయాలనే ప్రజాభిప్రాయాలుగా పోలీసుల పహారాలో వారు తీర్మానాలు చేసుకుంటున్నారు. భవిష్యత్తు తరాలకు మేలైన సమాజం కోసం గొంతెత్తే వారిని అభివృద్ధి నిరోధకులుగా, సంఘ వ్యతిరేక శక్తులుగా పాలకులు చిత్రీకరిస్తున్నారు.

గద్వాల జిల్లాలో ఇథనాల్ ఫ్యాక్టరీ వద్దంటూ కొన్ని నెలలుగా అక్కడి రైతులు ఆందోళనలు చేస్తున్నారు. కానీ, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు అర్ధరాత్రి స్వరాష్ట్ర కలలను చిద్రం చేస్తూ ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి పూనుకున్నారు. మరోవైపు ప్రపంచ దేశాలు నిషేధించిన పీఎఫ్‌వోఏ రసాయనం ఉత్పత్తిని చేపట్టవద్దంటూ అభిప్రాయాన్ని చెప్పేందుకు వెళ్లిన ప్రజలపై, ప్రజాసంఘాల నాయకులపై కర్నూల్ జిల్లా తుంగభద్ర నది ఒడ్డున రాజకీయ నాయకుడిగా మారిన పారిశ్రామికవేత్త దాడి చేయించారు. పర్యావరణ పరిరక్షణకు కాపలా ఉండాల్సిన నాయకులే కాలుష్య సమాజం కోసం పాకులాడుతుండటం దురదృష్టకరం. ఫ్యాక్టరీల ఏర్పాటుతో కొంత మేర ఆస్తి నష్టం జరిగినా.. నీరు, వ్యవసాయ భూమి లభ్యత తగ్గినా పర్వాలేదు. కానీ, తమ మనుగడే ప్రమాదంలో పడితే, భవిష్యత్తు తరాల ఉనికే ప్రశ్నార్థకంగా మారితే ప్రజలు కచ్చితంగా ఆందోళనలు చేస్తారు, చేయాలి కూడా. గద్వాల జిల్లా, కర్నూల్ జిల్లాల్లో ఏర్పాటుచేసే లేదా విస్తరించే ఫ్యాక్టరీల మూలంగా ఆ ప్రాంతాలకే నష్టం జరుగుతుందని అనుకోవడం పొరపాటే. ఇథనాల్ ఫ్యాక్టరీ వల్ల వాయు కాలుష్యంతో పాటు నేల, నీటి కాలుష్యం జరుగుతుంది. శ్వాసకోశ, చర్మ సమస్యలు వచ్చే ప్రమాదం ఉన్నది. ముఖ్యంగా పంటల దిగుబడి తగ్గిపోతుంది. నాణ్యత దెబ్బతింటుంది.

పాలమూరు గ్రామాల్లో వ్యవసాయమే ప్రధాన వనరు. రైతుల జీవనాధారాన్ని దెబ్బతీస్తే పాలమూరు జిల్లా మళ్లీ వలసలమయం అవుతుంది. కర్నూల్ జిల్లా నది ఒడ్డున విస్తరించాలని చూస్తున్న ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయ్యే రసాయనాల మూలంగా పర్యావరణానికి తీరని నష్టం జరుగుతుందని నిపుణులు ఇప్పటికే ధ్రువీకరించారు. పీటీఎఫ్ఈ ఉత్పత్తిలో వాడే పీఎఫ్ఏఎస్(పర్- పాలీఫ్లోరోఅల్కైల్) రసాయనాలు పర్యావరణాన్ని కాలుష్యం చేస్తాయి. పీఎఫ్‌వోఏ వంటి హానికరమైన పదార్థాలను ఇవి విడుదల చేస్తాయి. పీఎఫ్‌వోఏ వాతావరణంలో సులభంగా కలిసిపోతుంది. అంతేకాదు, వాతావరణం నుంచి అంత త్వరగా తొలగిపోదని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ సంస్థ ఈ రసాయనాన్ని క్యాన్సర్ కారకంగా వర్గీకరించింది. ఫ్యాక్టరీ యాజమాని ప్రభుత్వంలో భాగస్వామి కావడంతో పర్యావరణ ఉల్లంఘనలు యథేచ్ఛగా జరిగే ఆస్కారం ఉంటుంది. వరదలు



వచ్చినప్పుడు రసాయన వ్యర్థాలు నదిలో కలిసిపోయే ప్రమాదం ఉంది. అదే జరిగితే కర్నూల్ జిల్లాతోపాటు జోగులాంబ జిల్లాలోని అలంపూర్, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని కొల్లాపూర్ ప్రాంతాలు భవిష్యత్తు లో క్యాన్సర్ ప్రభావిత ప్రాంతాలుగా మారుతాయి. ఈ ఫ్యాక్టరీ వల్ల తెలంగాణలోని నదీ తీర ప్రాంతాలకే ఎక్కువ నష్టం జరుగుతుంది.

పీఎఫ్‌వోఏ రసాయనం మూలంగా సంభవించే ఆరోగ్య సమస్యలు, పర్యావరణ కాలుష్యాన్ని గుర్తించిన చాలా దేశాలు దీన్ని నిషేధించాయి. 2014లో అమెరికా, 2020లో యురోపియన్ యూనియన్ దీన్ని పూర్తిగా నిషేధించాయి. కానీ, మన దేశంలో, మన రాష్ట్ర సరిహద్దులోని తుంగభద్ర తీరం వెంబడి మాత్రం ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా రసాయనాల ఉత్పత్తికి పూనుకున్నారు. మే 14న జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో అక్కడి ప్రజాసంఘాల నాయకులపై దాడి జరిగింది. దీంతో కర్నూల్ జిల్లాలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు ఆందోళన బాటపట్టారు. కానీ, తెలంగాణ ప్రభుత్వంలో మాత్రం చలనం లేదు. అమయాక ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఈ ఫ్యాక్టరీ నుంచి వెలువడే కాలుష్య కారక రసాయనాలపై విచారణ చేపట్టాలి. అంతేకాదు గద్వాల జిల్లాలో ఏర్పాటు చేయాలనుకుంటున్న ఇథనాల్ ఫ్యాక్టరీ మూలంగా కలిగే నష్టాలపై రైతులు, ప్రజాభిప్రాయాలను

## ఎస్ఎస్ఏ ఉద్యోగుల కల సాకారమయ్యేనా




"నేను అధికారంలోకి వచ్చాక.. చాయ్ తాగినంత సేపట్లో మిమ్మల్ని రెగ్యులరైజ్ చేస్తా" హన్మకొండ ఏకశిలా పార్కు వద్ద ఆందోళన చేస్తున్న సర్వ శిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగులతో గత అసెంబ్లీ ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి అన్న మాటలివి. ఆయన సీఎం అయ్యాక ఇన్నాళ్లకైనా ఆ హామీలపై దృష్టి సారిస్తారా? రాష్ట్రంలో దాదాపు ఇరవై వేల మంది సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు ఇరవై ఏళ్లుగా కాంట్రాక్టు పద్ధతిలో వివిధ హోదాల్లో పని చేస్తున్నారు. మండల వనరుల కేంద్రం, భవిత కేంద్రాల్లో, పాఠశాల స్థాయిలోని కేజీబీవీల్లో, డీపీఓ కార్యాలయంలో ఇలా పలు శాఖల్లో వీరు విధులు నిర్వర్తిస్తున్నారు. పది, ఇంటర్ ఫలితాల్లో గురుకుల పాఠశాలలతో సమానంగా కేజీబీవీ విద్యార్థులు ప్రతిభ చూపుతున్నారు. ఇందులో ఎస్ఎస్ఏ ఉద్యోగుల తోడ్పాటు ఎనలేనిది. గత సమ్మె సమయంలో రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీతో ఏ ప్రయోజనమూ సాధించకుండానే ఎస్ఎస్ఏ ఉద్యోగులు సమ్మెను విరమించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడచినా ప్రభుత్వం స్పందించకపోవడంతో గత డిసెంబర్‌లో వారు మళ్లీ సమ్మెకు దిగారు. మొత్తంగా 28 రోజులు సమ్మెలో పాల్గొన్నారు. ప్రభుత్వ పెద్దల హామీతో, విద్యార్థుల పరీక్షలనూ దృష్టిలో ఉంచుకొని మళ్లీ సమ్మెను విరమించారు. గతంలో హామీ ఇచ్చినట్టుగా... 'ఎస్ఎస్ఏ ఆర్థిక సంబంధ అంశాలు క్యాబినెట్ సబ్ కమిటీకి అప్పగింత, టర్మినేషన్ విధానం రద్దు, 28 రోజుల సమ్మె కాలపు పూర్తి వేతనం చెల్లింపు, పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లకు పూర్తి ఏడాది వేతనం చెల్లింపు, ప్రతి సంవత్సరం 20 శాతం జీతాల పెంపుతో పాటు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఏడాదికి పురుషులకు 22, మహిళలకు 27 సీఎల్స్, ఆప్షనల్ హాలిడేస్, అనారోగ్య పరిస్థితుల్లో వేతనంతో కూడిన సెలవులు, చైల్డ్ కేర్ లీవ్స్, రెసిడెన్షియల్ క్లస్టర్ల పెంపు' వంటి డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించాలి. కాంట్రాక్ట్ ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలన్నప్పుడు కొన్ని సాంకేతిక, న్యాయపరమైన అడ్డంకులు రావచ్చు. ఇప్పటివరకు ఎస్ఎస్ఏలో రెగ్యులర్ ఉద్యోగులంటూ ఎవరూ లేరు కాబట్టి వీరికి అలాంటి అడ్డంకులేవి రావు. రాతపరీక్ష, మెరిట్, రోస్టర్ ప్రకారమే వీరు భర్తీ అయ్యారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాలతో (206 సంఘాలు)ఏర్పడిన టీజీఈ జేఏసీలో సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగులు కూడా భాగంగా ఉన్నారు. జేఏసీ 57 డిమాండ్లలో వారి డిమాండ్లు కూడా ఉన్నాయి. జేఏసీ డిమాండ్లపై ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులతో కమిటీ ఏర్పాటవడం సంతోషకరం. ఇప్పటికైనా వారు మా జేఏసీ డిమాండ్లను పరిశీలించి, మాకు సత్వర న్యాయం చేయాలి.

## జాతికిబాట పైడిమర్రి ప్రతిజ్ఞ



జాతీయ గీతం, జాతీయ గేయాలను ఎవరు రచించారని విద్యార్థులనడిగితే.. ఠక్కున సమాధానం చెప్తారు. ఆ రచయితలకు చరిత్రలో సముచిత స్థానం లభించింది. 'ప్రతిజ్ఞ' రచయిత ఎవరని అడిగితే మాత్రం కొందరే సమాధానం చెప్తారు! జూన్ 10, 1916లో నల్లగొండ జిల్లా అన్నెపర్తి గ్రామంలో పైడిమర్రి వెంకటసుబ్బారావు జన్మించారు. పలు భాషల్లో ప్రావీణ్యం ఉన్న పైడిమర్రి.. వెట్టిచాకిరి, భూస్వామ్య వ్యవస్థలకు వ్యతిరేకంగా పలు రచనలు చేశారు. ఆయన తన 18వ ఏటనే 'కాలభైరవుడు' కలం పేరుతో ఓ నవల రాశారు. 'ఉషస్సు కథలు' కథా సంపుటిని రచించారు. దేవదత్తుడు, తులసీదాస్, త్యాగరాజు మొదలైన పద్యకావ్యాలు, బ్రహ్మచర్యం, గృహస్థ జీవితం, స్త్రీధర్మం, ఫిరదౌసి, శ్రీమతి అనే నాటకాలు రాశారు. అనేక అనువాద రచనలూ చేశారు. 1945-46సంవత్సరాల్లో నల్లగొండలో నిర్వహించిన ఆంధ్ర సారస్వత పరిషత్తు సభల్లో ప్రముఖ పాత్ర వహించారు. ప్రతిజ్ఞను పైడిమర్రి 1962లో రచించారు. దాన్ని చదివి ఉప్పొంగిపోయిన సాహితీవేత్త తెన్నేటి విశ్వనాథం, నాటి విద్యాశాఖ మంత్రి పీవీజీ రాజు దృష్టికి తీసుకెళ్లారు. తరువాత బెంగళూరులో నిర్వహించిన కేంద్ర విద్యా సలహా మండలి సమావేశంలో ఈ రచనను జాతీయ ప్రతిజ్ఞగా ఆమోదించారు. 'భారతదేశం నా మాతృభూమి..' అంటూ సాగే ప్రతిజ్ఞ (జనవరి 26, 1965 నుంచి) దేశంలోని ప్రతి పాఠశాలలో రేపటి పౌరుల గుండెల నిండా దేశభక్తిని పాదుకొల్పుతున్నది. పైడిమర్రి పేరు అంతగా ప్రాచుర్యంలో లేకపోవడం పెద్ద చారిత్రక తప్పిదంగా నేటితరం రచయితలు, మేధావులు గుర్తించారు. ఎలికట్టి శంకర్రావు 2011లో 'ప్రతిజ్ఞ పదశిల్పి పైడిమర్రి' అనే పేరుతో ప్రత్యేక సంచికను ప్రచురించారు. అంతకుముందు ఇదే పేరుతో ఆంధ్రజ్యోతి దినపత్రిక ఓ వ్యాసాన్ని ప్రచురించింది. పైడిమర్రి జీవితచరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని జన విజ్ఞాన వేదిక డిమాండ్ చేసింది. ఫలితంగా 6వ తరగతి తెలుగు పాఠ్యపుస్తకంలో పైడిమర్రి జీవిత చరిత్రను పొందుపర్చారు. పైడిమర్రి జీవిత చరిత్రను ఎం.రాంప్రదీప్ తెలుగులో 'భారతదేశం నా మాతృభూమి' పేరుతోనూ, ఆంగ్లంలో 'ది ఫర్గాటెన్ పేట్రియాట్' పేరిట ప్రచురించారు. పైడిమర్రి విగ్రహాన్ని ఆయన స్వగ్రామంలో ఏర్పాటు చేయిస్తామని ఆయన శతజయంతి ఉత్సవాల సందర్భంగా 2016లో తెలంగాణ సాహితీవేత్తలు ప్రకటించారు. కానీ అది నేటికీ కార్యరూపం దాల్చకపోవడం విచారకరం. దేశానికి 'ప్రతిజ్ఞ'ను అందించిన పైడిమర్రిని సముచితంగా గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పాలను ఇలా మరిగిస్తే.. ఆరోగ్యానికి ముప్పు తప్పదు..



నేటి కాలంలో ప్రజలు తమ ఇళ్లలో రాగి, ఇత్తడి వంటి అనేక రకాల లోహ పాత్రలను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అయితే, పొరపాటున కూడా ఈ పాత్రలలో పాలు మరిగించడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే పాలు విషపూరితంగా మారే అవకాశం ఉందని చెబుతున్నారు. పాలను ఏ పాత్రలలో మరిగించడం ప్రమాదకరమో, ఏ పాత్రలలో మరిగించడం సురక్షితమో ఇప్పుడు తెలుసుకుందాం..

**రాగి పాత్రలు**

రాగి పాత్రలో నిల్వ చేసిన నీరు తాగడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. కానీ పాలు లేదా పాల ఉత్పత్తులను పొరపాటున కూడా రాగి పాత్రలో ఉడికించకూడదు లేదా నిల్వ చేయకూడదు. పాలను రాగిలో వేడి చేసిన వెంటనే, అది పాలలో కరగడం ప్రారంభమవుతుంది. దీనివల్ల పాలు విషపూరితంగా మారుతాయి.

**ఇత్తడి పాత్రలు**

ఇత్తడి పాత్రలు చాలా మందికి సంప్రదాయంగా ఇష్టమైనవే. కానీ ఇందులో లోపలి పొర (టిన్ లైనింగ్) లేకపోతే, దాని లోహం నేరుగా పాలతో రియాక్ట్ అవుతుంది. దీని వల్ల పాలు త్వరగా పాడవుతాయి. ఆరోగ్యానికి హానికరంగా మారుతాయి.

**అల్యూమినియం పాత్రలు**

అల్యూమినియం పాత్రలు రోజువారీ వంటలో ఎక్కువగా వాడతారు. కానీ ఇందులో ఎక్కువసేపు పాలు మరిగిస్తే అల్యూమినియం పాలలోకి చేరి అది తినేవారికి నెమ్మదిగా నష్టాన్ని కలిగిస్తుంది.


**నాణ్యత లేని స్టీల్ పాత్రలు**

చౌకగా దొరికే స్టీల్ పాత్రలు ఫుడ్ గ్రేడ్ కాకపోతే అందులో ఉండే లోహాలు వేడికి లొంగి పాలలోకి కలిసే ప్రమాదం ఉంది. దీని వల్ల పాలు విషపూరితంగా మారుతాయి.

**గాజు పాత్రలు**

గాజు రసాయనాలతో రియాక్ట్ కావు. అందుకే గాజు పాత్రలలో పాలను ఉడికించడం పూర్తిగా సురక్షితం. కానీ గాజు పగిలే అవకాశం ఎక్కువగా ఉండటం వల్ల జాగ్రత్తగా వాడాలి.

## పదకొండేళ్లుగా పరిగెడుతున్న పురోగతి




మన దేశ ఆర్థిక వ్యవస్థ 2014కి ముందు నత్తనడక నడిచేది. సరైన విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోయేవి. ఎక్కడ చూసినా అవినీతి, దిగజారిన శాంతిభద్రతలు, నిర్భయ వంటి ఘటనలు, నక్సల్స్ విధ్వంసం, కశ్మీర్‌లో రాళ్ల దాడులు, తెలుగు రాష్ట్రాల్లో విభజన చిచ్చుతో మంటలు. 2025 నాటికిమన దేశం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారింది. ఆరోగ్య, సాంకేతిక విద్యలో ప్రపంచస్థాయి ఇన్‌స్టిట్యూట్స్ వెలిశాయి. పరిశ్రమలు, పెట్టుబడులు వెల్లువలా వచ్చిపడ్డాయి. అవినీతి తగ్గిపోయింది. దేశవ్యాప్తంగా అద్భుతమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి జరిగింది. కశ్మీర్ సమస్య, అయోధ్య సమస్యలు పరిష్కారమయ్యాయి. నక్సల్ ఉద్యమం చివరి దశకు చేరింది. విభజిత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా వేగంగా పయనిస్తున్నది. ఆశల్లేని స్థితి నుంచి జీవం పోసి పరుగులు పెట్టించే శక్తి వల్లనే గత పదకొండేళ్ళలో ఈ మార్పు సాధ్యమైంది. ఆ శక్తి ప్రధానమంత్రి మోదీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ). దేశంలో ఎన్డీఏ పాలనకు 11 ఏళ్లు పూర్తవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 2014-18 మధ్య ఎన్డీఏ పాలనలో పోలవరం ప్రాజెక్టు ఊహించని పురోగతి సాధించింది. 2019 నాటికి పోలవరం పనులు 72 శాతం పూర్తయ్యాయి. దీనికి కారణం డబుల్ ఇంజిన్ సర్కార్. తర్వాత ఐదేళ్ళ వైసీపీ పాలనలో జరిగిన పనులు 3.84శాతం మాత్రమే. ఇప్పుడు గత ఏడాదిలో డబుల్ ఇంజిన్ పాలనలో జరిగిన పనులు 5.93శాతం. ఐదేళ్లలో జరిగిన పనుల కన్నా ఏడాదిలో జరిగింది చాలా ఎక్కువ. ఒక్క పోలవరం మాత్రమే కాదు, డబుల్ ఇంజిన్ పాలనలో అమరావతి నిర్మాణం పరుగులు పెట్టింది. మళ్లీ ఇప్పుడు ఆ వేగం కనిపిస్తోంది. పదకొండేళ్ల మోదీ పాలనలో భారత పురోగతి అంకెల్లో చెప్పుకుంటే ఇంత పురోగమించామా అని మనం ఆశ్చర్యపోతాం. 2014లో భారతదేశ నామినల్ జీడీపీ సుమారు 2.1 ట్రిలియన్ యూఎస్ డాలర్లు. 2025%-%26 ఆర్థిక సంవత్సరంలో నామినల్ జీడీపీ సుమారు 4.3 ట్రిలియన్ యూఎస్ డాలర్లు. పదకొండేళ్లలో జీడీపీ రెట్టింపు అయింది. జపాన్‌ను అధిగమించి భారతదేశం ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచింది. పర్చేసింగ్ పవర్ పారిటీ' (%ప్రా%) ఆధారంగా, భారతదేశం ప్రపంచంలో చైనా, అమెరికాల తర్వాత మూడవ స్థానంలో ఉంది. అదే పదకొండేళ్ల కిందట భారత్ స్థానం 20! భారత్ విదేశాంగ విధానం ఎంత బలంగా ఉందో పాకిస్తాన్‌పై ఆపరే పదకొండేళ్లుగా పరిగెడుతున్న పురోగతి ంషన్ సిందూర్ నిరూపించింది. పాకిస్థాన్‌కు చైనా, టర్కీ మద్దతు తెలిపాయి. అంతమాత్రానికే ఆ దేశానికి ప్రపంచమంతా అండగా ఉందని మన దేశంలో ఉంటూ మన దేశానికే వ్యతిరేకంగా మాట్లాడేవారు చెబుతూ ఉంటారు. కానీ భారత్ సూపర్ పవర్‌గా ఎదిగితే తమ ఆధిపత్యానికి భంగం కలుగుతుందని భయపడే దేశాలు, మతమౌఢ్యం ఎక్కువగా గల దేశాలు మాత్రమే పాకిస్థాన్‌కు మద్దతు పలికాయి. మిగతా ప్రపంచం అంతా పహల్గాం దాడిని ఖండించింది. ఆపరేషన్ సిందూర్‌ను అభినందించింది. అంతర్జాతీయంగా భారత్ ఇమేజ్ పెరగడానికి ముఖ్య కారణం అంతర్గత అభివృద్ధి. అన్ని రాష్ట్రాలు కలిస్తేనే భారతదేశమనే స్ఫూర్తిని టీమ్ ఇండియాగా భావించిన ప్రధానమంత్రి మోదీ అన్ని రాష్ట్రాలు సమానంగా అభివృద్ధి చెందేలా పదకొండేళ్లుగా సమర్థవంతమైన పాలన అందిస్తున్నారు. ఈ పదకొండేళ్ల కాలంలో దేశంలో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందాయి. భారత్‌మాల పరియోజన ద్వారా సుమారు 50వేల కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 550 జిల్లా కేంద్రాలను నాలుగు%-%లేన్ హైవేల ద్వారా అనుసంధానించారు. భారతదేశ తీరప్రాంత మౌలిక సదుపాయాల ఆధునీకరణ, కొత్త ఓడరేవుల నిర్మాణం, తీర ఆర్థిక మండళ్ల అభివృద్ధి కోసం లక్షల కోట్లు ఖర్చు చేశారు. 1,386కి.మీ పొడవైన ఢిల్లీ, ముంబై ఎక్స్‌ప్రెస్ హైవేను లక్ష కోట్లతో పూర్తి చేస్తున్నారు. ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్, చినాబ్ బ్రిడ్జి వంటి ఇంజనీరింగ్ అద్భుతాలు ఇందులో ఉన్నాయి. దేశం పురోగతికి అభివృద్ధి ఎంత ముఖ్యమో ప్రజా సంక్షేమం కూడా అంతే ముఖ్యం. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2025 నాటికి 3 కోట్ల అదనపు ఇళ్లను నిర్మిస్తోంది. 25 కోట్ల మంది పేదలకు గృహభద్రతను అందిస్తుంది. స్వచ్ఛ భారత్ అభియాన్ ద్వారా 2024 నాటికి దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా గృహాలకు టాయిలెట్లు నిర్మించారు. ఆయుష్మాన్ భారత్ యోజన ద్వారా 2024 నాటికి 10 కోట్లకు పైగా కుటుంబాలు లబ్ధి పొందాయి. ఆరోగ్య ప్రమాణాలు పెంచుకున్నాయి. ప్రధాన మంత్రి ఉజ్జ్వల యోజన పథకం ద్వారా 2024 నాటికి 10 కోట్లకు పైగా ఎల్‌పీజీ కనెక్షన్‌లు అందించారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 2024 నాటికి 12 కోట్లకు పైగా రైతులకు రూ.2.5లక్షల కోట్లకు పైగా నేరుగా బదిలీ చేశారు. 'నేషన్ ఫస్ట్' నినాదంతో దేశాన్ని ప్రపంచం స్థాయి శక్తిగా మార్చే లక్ష్యంతో పాలన సాగిస్తే ఎన్ని అద్భుతాలు చేయవచ్చో ఈ పదకొండేళ్ల ప్రధాని మోదీ పాలనలో ఋజువైంది. ఇదే వేగంతో, దార్శనికతతో ముందుకు సాగితే వచ్చే దశాబ్దంలో భారత్ ప్రపంచాన్ని శాసిస్తుంది.

## తెలంగాణ జీవన స్పర్శ బాపు






ఎవరికైనా తల్లిదండ్రులే ఆదర్శం. బిడ్డలకు వారే నిజమైన హీరోలు. హీరోలంటే 'రీల్' జీవితంలోని వారు కాదు, 'రియల్' జీవితంలోని వారు. ఆ తల్లిదండ్రులు లేని రోజొకటి వస్తుందనే విషయం ఊహకు కూడా రాదు. అకస్మాత్తుగా కన్నవారు దూర మైతే ఆ దుఃఖం ఎంత వేదనాభరితమో ఊహించాల్సిందే. గడ్డం సతీష్ పుస్తకం 'బాపు' అలాంటి వేదనాభరిత తలపోత. గడ్డం సతీష్ తండ్రి రామస్వామి తెలంగాణ పల్లె పేద రైతు. తల్లి అజ్జిరవ్వ (వజ్రమ్మ). 30 గుంటల తరిపొలం, 10 గుంటల శెల్క (పెరడి)లో జీవితమంతా ఆ మట్టితోనే బతికిన పేద రైతు. ఆరుగాలం కష్టించి పనిచేసినా ఆ పూటకు ఎల్లదీసుకోవటమే కనాకష్టంగా జీవితాన్ని గడిపిన కష్టజీవి. ఉన్నొక్క బిడ్డ పెండ్లి కోసం తరిపొలాన్ని, కన్న కొడుకు కాలేజీ ఫీజు కోసం ఇంటి పైకప్పుగా ఉన్న రేకులను అమ్మిన కూలి రైతు. ఆయన జీవితాన్ని చెప్పే క్రమంలో తెలంగాణ జీవన సౌందర్యం ఈ పుస్తకం పేజీల నిండా పరుచుకున్నది. 'బాపు'లో విజువల్ ఫ్రేమ్ లన్నీ రవివర్మ గీసిన అందమైన సహజమైన తెలంగాణ జీవన చిత్రాల వంటివి. ఈ పుస్తకంలో ఉన్న ఇరవై రెండు దృశ్య ఖండికలలో మొదటి మూడు సతీష్ తండ్రి గడ్డం రామస్వామి స్మరణలో రాసినవి కాగా, తర్వాతి ఆరు ఆయనతో ఉన్న ఆవిరవని అనుభవాలు, జ్ఞాపకాలు. సతీష్ రాతలో ఉత్తర తెలం గాణ యాస వన్నెలద్దుకున్నది. తెలంగాణ మట్టి పరిమళం అద్దుకున్న భాష ఎంత అందమైనదో సతీష్ రాసిన ప్రతి వాక్యం లోనూ కనపడుతుంది: "ఎప్పుడు అడ్లమ్మినా లాగోడి కర్సులు, కైకిలోళ్ల కర్సులు అన్నివోను మిగిలేటియి రెండు వేలో, మూడు వేలో. అవిదెచ్చి అజ్జిరవ్వకిస్తే వాటిని ఓరకు వెట్టేది అమ్మ. ఓరకు వెట్టుడంటే బ్యాంకు లాకర్లనో, అల్మార్లనో గాదు. ఇటుకపెల్లల కిందనో, బియ్యం సంచిల్నో.. సందుగుల్నో దాసివెట్టేది. ఇగ ఇంట్ల పైసలుంటే బాపు చేతులుత్తగుండయి. వాటిని నాల్గయిదు సార్లు లెక్కవేద్తడు. అట్లెందుకు, అన్ని సార్లు లెక్కవెడ్తవే బాపు.. అని నేనోసారి అడిగిన. 'మీ అయ్య ఊకె లెక్కవెడ్తే పైసలు డబులైతయిరా' అని అజ్జిరవ్వ పరాష్కమాడుకుంట ఇల్లూడుస్తున్నది. 'నిజమేనానె బాపు' అని అడిగిన. 'దాని మొకం.. అదట్లనే ఒర్రుతది బిడ్డా. మన జేతుల గిన్నిగనం పైసలెప్పుడుంటయిరా, అడ్ల పైసలొచ్చినప్పుడేనాయె! రెండు మూడ్రోజులైతే ఎక్కడియక్కడ గడ్తం. అట్లా గట్టినంక మనకేం ఉంటయి. ఐదార్నెల్లు కట్టవడ్తె అచ్చిన పైసల్ని నాలుగైదు సార్లనన్న లెక్కవెట్టుకోవద్దారా? కట్టాన్ని కండ్ల నిండా సూసుకోవద్దారా కొడుకా?" ('రేకుల కింద రెక్కలు') ఆరుగాలం కష్టపడి పంట చేతికొచ్చినంక పెట్టుబడులు, చేసిన అప్పులు పోను ఏమీ మిగలని జీవితాలకు, వడ్లు మార్కెట్‌కు పంపి అమ్మిన తర్వాత వచ్చిన బిల్లు పైసలనే తనివిదీరా లెక్కవెట్టి తుర్తిపడే తెలంగాణ రైతు జీవితాల మురిపాలు, ఆనందాలకు ఇదొక తార్కానం. తెలంగాణ జన జీవితంలోని కష్టనష్టాలు, కన్నీళ్లు, చిన్న చిన్న ఆనందాలు, పిల్లల మురిపాలు ఒక ఎత్తు అయితే, శ్రమజీవుల జీవనంలోని ప్రజాస్వామికత మరో ఎత్తు. స్త్రీ పురుష సమానత్వం విలువల గురించి సిద్ధాంతాలు, వాద సంవాదాలు ఎన్నో ఉన్నాయి. కానీ, సహజంగానే తెలంగాణ జన జీవితంలో ప్రజాస్వామికత, స్త్రీ పురుష సమానత్వం అడుగడుగునా కనిపిస్తుంది. గడ్డం సతీష్ తండ్రి రామస్వామి, తల్లి అజ్జిరవ్వనే తీసుకుంటే%-% రామస్వామి పొద్దున ఎగిలివారంగనే (అంటే ఉదయం నాలుగున్నర ఐదు గంటలకు) లేసి పొయ్యి అంటివెడ్తడు. కిరసనాయిల్, ఇంకా ఇతర చెత్తా చెదారం లేకుండనే పొయ్య అంటివెట్టుట్ల అతనికి అతనే సాటి. పొయ్యి అంటివెట్టి ఇంటిల్లి పాదికి ఆ పొయ్యి మీద చాయ వెడ్తడు. ఆ తర్వాత అజ్జిరవ్వ లేసి బాసన్లు తోమి పొయ్యి అల్కి, ఇంటిముంగట వాకిలు ఊడుస్తది. అప్పుడు రామస్వామి బోరింగ్ కాన్నుంచి బిందెల నీళ్లు తెచ్చి వాకిట్ల సల్లుతడు. రామస్వామి నీళ్లు జల్లితే అజ్జిరవ్వ ముగ్గులేస్తది. అజ్జిరవ్వ బట్టలుతికితే రామస్వామి ఆరేస్తడు. ఏడెనిమిది గంటలకల్ల ఇంత వండి బిడ్డకు బడికి సద్దిగట్టి, మిగిలింది గిన్నెల వెట్టుకొని, నెత్తిమీద గంప ఎత్తుకొని బాయికాడికి బయల్దేరుతరు. ముంగట రామస్వామి, ఎనుక అజ్జిరవ్వ. రామస్వామి వాడ్కకల్లు ఇంత తాగి సొలుగుకుంట వచ్చినా అజ్జిరవ్వ పరాష్కం ఆడుకుంటనే మొట్టీలు మొత్తినా, రామస్వామి నవ్వుకుంటనే, "ఇగ సాల్ తియ్యే.. ఎగసెక్కాలు. నేను కొంచెం సొల్గిన కనీ.. కిందవడి ఇజ్జిత్ కచ్రా చేసుకొని ఎచ్చీర్కం కాలె తియ్యే" అని చెప్పుకుంటడు. ఎన్ని కష్టాలొచ్చినా కలిసి మాట్లాడుకొని ఎల్లదీసుకునే ఉపాయం జేస్తరు. ఆలు మొగలుగా స్త్రీ పురుషుల సహజీవనం ఎంత ప్రజాస్వామికంగా ఉంటదో తెలంగాణ జన జీవితమే తార్కానం. ఈ ప్రజాస్వామిక జీవనం యాంత్రిక మధ్యతరగతి నగర జీవితాల్లో చూడటం సాధ్యం కాదు. పిల్లలను నాలుగైదేండ్ల నుంచే ప్రత్యేక పడకగదుల్లో బంధించే నవనాగరిక జీవనంలో అమ్మానాన్నల అనురాగ స్పర్శ వారికి అందుతున్నదా? నిజానికి ఇవ్వాళ పిల్లల్లో ఉన్న మానసిక వికారాలకు పునాది ఇక్కడనే ఉన్నదా? ఈ మధ్యన బంధువు పురుడు పోసుకుంటే%-% పరామర్శ కోసం ఓ హాస్పిటల్‌కు పోయిన. పుట్టిన ఒక రోజు పసికందు ఏడుస్తుంటే, ఆపరేషన్ తర్వాత ఇంకా కదల్లేని స్థితిలో ఉన్న తల్లి దగ్గర పడుకోబెడితేనే పాపకు తల్లి స్పర్శ అందుతుందనీ, అప్పుడే పాప ఏడుపు మానుతుందని నర్సులు చెప్పటం విని కదిలిపోయాను. తల్లి స్పర్శ లేకుండా చేయటమే నాగరికత అయితే, అది అనవసరం. ఈ నేపథ్యంలో గడ్డం సతీష్ రాసిన 'బాపు' తెలంగాణ తల్లి స్పర్శ.

## రైతు లాభంతో కార్పొరేట్లకు నష్టమా



శివరాజ్ సింగ్ చౌహాన్ కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగా సంవత్సర కాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంలో 'బిజినెస్ స్టాండర్డ్' అనే ఒక ఆంగ్ల వాణిజ్య పత్రిక ఆయనను ఇంటర్వ్యూ చేసింది. గతంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలం పని చేసి, వ్యవసాయ రంగం పట్ల విశేష శ్రద్ధ చూపిన వాడిగా, కేంద్రంలో ఆయన హయాంలో రైతాంగానికి మంచి జరుగుతుందని మనం ఆశించడం సహజం. కాగా, ఆయన ఇచ్చిన ఈ ఇంటర్వ్యూను పరిశీలిస్తే ఆయన పని చేస్తూన్న చట్రంలో రైతాంగానికి ఆయనైనా ఎవరైనా పెద్దగా ఒరగ పెట్టగలిగింది ఏమీ లేదని అర్థం అవుతుంది. మొదటగా అసలు దేశంలో రైతాంగానికి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కావల్సింది ఏమిటి? అనేది ప్రశ్న. దీనికి రెండు జవాబులు ఉన్నాయి: ఒకటి వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం ద్వారా రైతు ఆదాయాన్ని పెంచడం. రెండవది%-% వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరను హామీ చేయడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం. ?అనేక దశాబ్దాల తర్వాత వెనక్కి తిరిగి చూసుకుంటే, హరిత విప్లవం అనంతరం దేశంలో వ్యవసాయ ఉత్పత్తి భారీగా పెరిగినప్పటికీ, వ్యవసాయదారుల స్థితిగతులు మాత్రం రాను రాను దిగజారిపోతున్నాయి. 1970-2015ల మధ్య 45ఏళ్ళ కాలంలో గోధుమలకు కనీస మద్దతు ధర కేవలం 19 రెట్లు మాత్రమే పెరిగింది. కాగా, అదే కాలంలో ప్రభుత్వ ఉద్యోగుల ఆదాయాలు 120 రెట్లు, కళాశాల ఉపాధ్యాయుల వేతనాలు 150 రెట్లు, పాఠశాల ఉపాధ్యాయుల ఆదాయాలు 280 రెట్లు పెరిగాయి! అంటే ఇక్కడ, ఉత్పత్తిని పెంచుతూ పోయినా రైతాంగం ఆర్థిక స్థితి మెరుగుపడదని మనకు అర్థం అవుతుంది. ఇందుకే స్వయంగా శివరాజ్ సింగ్ చౌహాన్ వ్యవసాయరంగ 'అనుకూల' పాలనా కాలంలో కూడా మధ్యప్రదేశ్‌లో రైతాంగ సమస్యలు అపరిష్కృతంగానే ఉండిపోయాయి. వాస్తవానికి శివరాజ్ సింగ్ పాలనా కాలంలో మధ్యప్రదేశ్‌లో వ్యవసాయ రంగం దేశంలో అన్ని రాష్ట్రాల కన్నా అద్భుతమైన ముందడుగు సాధించింది. అక్కడ ఉత్పత్తి విపరీతంగా పెరిగింది. ఉదాహరణకు, ఆ రాష్ట్రంలో 2011%-%12లో 149 లక్షల టన్నులుగా ఉన్న వరి, గోధుమలు, ముతకధాన్యాలు, పప్పుధాన్యాల ఉత్పత్తి, 2021%-%22 నాటికి 349 లక్షల టన్నులకు, అంటే రెట్టింపుకు పెరిగింది. ఇది, ఆ రాష్ట్ర వ్యవసాయ రంగంలో సగటున 9.12 శాతం వార్షిక వృద్ధి రేటుకు సమానం. ఇంతగా ఉత్పత్తి సాధించినప్పటికీ రైతాంగానికి వ్యవసాయం మాత్రం లాభసాటి కాలేదు. పైగా, ఈ రికార్డు స్థాయి పంటల ఉత్పత్తితో మార్కెట్‌లో సరఫరా భారీగా పెరిగి ధరలు పతనమయ్యాయి. రైతులు రికార్డు స్థాయి పంటలను పండించినా, వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు దెబ్బతిన్నా%-% అంటే, పంట ఉత్పత్తి పెరిగినా, పడిపోయినా%-% అంతిమ ఫలితం మాత్రం రైతు నష్టపోవడమే అన్నది మధ్యప్రదేశ్ రైతాంగానికి అర్థమయింది. అందుకే 2017లో మధ్యప్రదేశ్‌లోని మాందసూర్‌లో రైతాంగం ఆందోళనలకు దిగింది. గిట్టుబాటు ధరల కోసం, వర్షాభావం వల్ల జరిగిన పంట నష్టానికి పరిహారం కోసం ఉద్యమిస్తోన్న రైతాంగంపై కాల్పులు జరిగాయి, ఆరుగురు రైతులు చనిపోయారు. ఫలితంగా, వ్యవసాయ ఉత్పత్తిలో ప్రగతి సాధించినప్పటికీ, మధ్యప్రదేశ్‌లో 2018 ఎన్నికలలో శివరాజ్ సింగ్ చౌహాన్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఓటమి పాలయ్యింది. ఈ సమస్యల నేపథ్యంలోనే దేశ రైతాంగం కూడా మూడు రైతు చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీని చుట్టుముట్టి ఆందోళనకు దిగింది. ప్రధాని నరేంద్ర మోదీ రైతాంగానికి క్షమాపణ చెప్పి ఆ మూడు చట్టాలను ఉపసంహరించుకున్నారు. అలాగే కనీస మద్దతు ధర అంశం పైన కమిటీని కూడా ఏర్పరిచారు. అయితే, అనంతంగా సాగుతోన్న చర్చోపచర్చలు, కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచనల తర్వాత కూడా, నేటికీ, కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కావాలనే రైతాంగ డిమాండ్ అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. ఈ విషయంలో ప్రభుత్వ మొండి వైఖరికి కారణం ఏమిటి? ఇంటర్వ్యూలో ఈ అంశంపై శివరాజ్ సింగ్ చౌహాన్ పలుమార్లు జవాబును దాటవేశారు.. వీరు ధరల భారాన్ని భరించలేక తమ యజమానులను అధిక వేతనాల కోసం డిమాండ్ చేస్తారు. అదీ అసలు కథ! అంటే, రైతుకు మద్దతు ధర ఇవ్వటం వల్ల ఉద్యోగులూ, కార్మికులు అధిక వేతనాల కోసం కార్పొరేట్ల మీద ఒత్తిడి తెస్తారు కాబట్టే, కార్పొరేట్లకు ఇబ్బంది కలుగుతుంది కాబట్టే, ప్రభుత్వం మద్దతు ధరలకు సుముఖంగా లేదు! కార్మికులనూ, ఉద్యోగులనూ సాధ్యమైనంత తక్కువ వేతనాలతో పని చేయించుకోవడం కార్పొరేట్ల స్వభావం. లాభాలను పెంచుకోవడం కోసం వారికి ఇది అవసరం. దీని కోసం నగర ప్రాంతాల్లో నిత్యవసరాల ధరలు సాధ్యమైనంత తక్కువ ఉండటం కూడా వారికి అవసరం. ఇందుకోసమే కార్పొరేట్ అనుకూల ప్రభుత్వాలు రైతు ప్రయోజనాలనూ, ఆర్థిక స్థితిగతులనూ పణంగా పెట్టి, వారి ఉత్పత్తులను తక్కువ ధరకు నగరాలకు తరలిస్తున్నాయి. నేడు అమలు జరుగుతున్న సంస్కరణల సారాంశం ఇదే. గ్రామాలను కొట్టి నగరాలకూ పెట్టడమే! నగరాలకు పెట్టడమంటే అంతిమంగా నగర ప్రాంత కార్పొరేట్లకు దోచిపెట్టడమే! ఈ క్రమంలో గత మూడు దశాబ్దాలుగా రైతాంగానికి వ్యవసాయం నష్టదాయకమై, వారి ఆత్మహత్యలు పెరిగిపోయాయి. అలాగే, గిట్టుబాటు ధరలకు చట్టబద్ధతను ఇచ్చేందుకు ప్రభుత్వాల అయిష్టత వెనుక మరో కారణం కూడా ఉంది. అది నగర ప్రాంతాల్లోని కార్పొరేట్లకు అవసరమైన కార్మికులు, ఉద్యోగుల సరఫరా. వ్యవసాయ రంగంలో బతకడం కష్టమైతేనే రైతు వలసకూలీగా మారి నగర బాట పడతాడు. కార్పొరేట్లకు కావల్సింది ఇదే. నగరాలలో మానవవనరుల సరఫరా అధికంగా ఉండాలి. ఉంటేనే ఉపాధి కోసం పోటీ పెరుగుతుంది. పెరిగితేనే ఉద్యోగులకు ఇచ్చే వేతనాలను తగ్గించే అవకాశం కార్పొరేట్లకు కలుగుతుంది. దీని తాలూకు మరొక కొనసాగింపే %-% ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చివేసే ప్రయత్నం. ఈ పథకం వలన గ్రామాల్లో ఉపాధి పెరిగి నగర ప్రాంతాలకు వలసలు తగ్గుతాయి. దీనివల్ల నగర ప్రాంత కార్పొరేట్లకు కార్మికుల సరఫరాను తగ్గిపోతుంది. శివరాజ్ సింగ్ చౌహాన్ వ్యక్తిగతంగా ఎంతటి మానవీయ కోణం కలిగిన వారయినా, రైతాంగానికి మేలు కోరుకునే వారయినా, వాస్తవంలో ఆయన వర్గపరిమితులు, రాజకీయ పరిమితులు దానిని అనుమతించవు. ఇక ఇప్పుడు ఈ ప్రభుత్వాల హయాంలో కనీస మద్దతు ధరకు చట్టబద్ధత అటుంచి, కనీసం అమెరికాతో వాణిజ్య ఒప్పంద చర్చలలో దిగుమతి టారిఫ్‌ల తగ్గింపు పేరుతో భారత వ్యవసాయ రంగం పూర్తిగా బలిపీఠం ఎక్కదని ఆశించడం మాత్రమే మనం చేయగలిగింది!




# మృణాల్ ఆశలన్నీ ఆ సినిమా మీదే..!

బాలీవుడ్ లో రాణిస్తూ సీతారామం తో తెలుగు ఎంట్రీ ఇచ్చిన భామ మృణాల్ ఠాకూర్. ఆమె చేస్తున్న సినిమాల సంఖ్య తక్కువే అయినా ఇంపాక్ట్ మాత్రం బాగుంది.బాలీవుడ్ లో రాణిస్తూ సీతారామం తో తెలుగు ఎంట్రీ ఇచ్చిన భామ మృణాల్ ఠాకూర్. ఆమె చేస్తున్న సినిమాల సంఖ్య తక్కువే అయినా ఇంపాక్ట్ మాత్రం బాగుంది. తెలుగులో సీతారామం హిట్ కాగా నెక్స్ట్ వచ్చిన హాయ్ నాన్నతో కూడా సక్సెస్ అందుకుంది. ఐతే థర్డ్ మూవీగా చేసిన ది ఫ్యామిలీ స్టార్ మాత్రం నిరాశపరిచింది. ఆ సినిమా తర్వాత మృణాల్ నెక్స్ట్ ఛాన్స్ అందుకోవడానికి కాస్త టైం తీసుకుంది. మరి అవకాశాలు రాలేదా లేదా తనకు నచ్చిన కథలు రాలేదా అన్నది తెలియదు కానీ అమ్మడు ఏడాది దాకా టైం తీసుకుంది.ఐతే లేటెస్ట్ గా అడివి శేష్ హీరోగా వస్తున్న డెకాయిట్ ఛాన్స్ అందుకుంది మృణాల్ ఠాకూర్. డెకాయిట్ అంటూ ఒక లవ్ స్టోరీ విత్ యాక్షన్ మూవీతో రాబోతున్నారు. అడివి శేష్ చేస్తున్న ప్రతి సినిమా సంథింగ్ స్పెషల్ గా ఉంటుంది. ఓ పక్క గూఢచారి 2 సినిమా చేస్తూనే మరోపక్క డెకాయిట్ ని చేస్తున్నాడు అడివి శేష్. శేష్ తో మృణాల్ జత కడుతూ వస్తున్న డెకాయిట్ సినిమా నుంచి వచ్చిన టీజర్ అంచనాలను పెంచింది. ఐతే మృణాల్ చేతిలో ఉన్న ఏకైక తెలుగు సినిమా డెకాయిట్ మాత్రమే. అందుకే ఆ సినిమా మీదే తన ఆశలన్నీ పెట్టుకుంది అమ్మడు. డెకాయిట్ హిట్ పడితే మరికొన్ని అవకాశాలు వస్తాయి. ఐతే కథల ఎంపికలో మృణాల్ ఠాకూర్ కూడా తన ప్రత్యేకత చాటుతుంది. రెగ్యులర్ సినిమాల్లా కాకుండా హీరోయిన్ గా ఎంతోకొంత ఇంపాక్ట్ చూపించే కథలనే ఆమె సెలెక్ట్ చేసుకుంటుంది. ఫాల్కే బయోపిక్ హక్కులు ఎవరికి? తెలుగులో అయితే సీతారామం తో ఆమె క్రేజ్ పెరిగింది. ఐతే ఆ తర్వాత సినిమాలే ఆమె పాపులారిటీ కొనసాగించలేకపోయాయి. డెకాయిట్ సక్సెస్ అయితే మృణాల్ మళ్లీ టాలీవుడ్ లో వరుస సినిమాలు చేసే ఛాన్స్ ఉంటుంది. ఐతే తెలుగు సినిమాలు చేస్తున్నా కూడా బాలీవుడ్ లో కూడా ప్రాజెక్ట్ లు చేస్తుంది మృణాల్ ఠాకూర్. అమ్మడు చేస్తున్న సినిమాల మీద ఆడియన్స్ ఆసక్తిగా ఉంటున్నారు. తెలుగు, హిందీ భాషల్లో మృణాల్ కి మంచి ఫ్యాన్ బేస్ ఏర్పడింది. సో రాబోతున్న సినిమాలతో అమ్మడు మరింత క్రేజ్ ని ఏర్పరచుకోవాలని చూస్తుంది. మరి అది ఎంతవరకు సాధ్యమవుతుందో చూడాలి.

## నితిన్ తమ్ముడుతో ఆ ఫీట్ సాధిస్తాడా..?




లవర్ బోయ్ నితిన్ రాబిన్ హుడ్ తో సక్సెస్ కొడతాడని అనుకోగా అది కాస్త నిరాశపరిచింది. నెక్స్ట్ రాబోతున్న తమ్ముడు సినిమా మీద భారం పడింది. దిల్ రాజు బ్యానర్ లో వేణు శ్రీరామ్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న సినిమా తమ్ముడు. సినిమాలో నిన్నటి తరం హీరోయిన్ లయ ఇంపార్టెంట్ రోల్ లో నటిస్తుంది. నితిన్ సరసన సప్తమి గౌడ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమా త్వరలో రిలీజ్ కాబోతుంది.టైటిల్ లోనే సినిమా కథ ఎలా ఉండబోతుందని తెలుస్తుండగా ఈసారి నితిన్ నుంచి రాబోతున్న ఈ యాక్షన్ మూవీ ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుందని అంటున్నారు. నితిన్ తమ్ముడు సినిమాతో కెరీర్ లో మొదటిసారి 100 కోట్లు టార్గెట్ పెట్టుకున్నాడని తెలుస్తుంది. ఈమధ్య బడ్జెట్ తో సంబంధం లేకుండా ఆడియన్స్ కి నచ్చితే చాలు ఆ సినిమాను 100 కోట్ల క్లబ్ లో ఉండేలా చేస్తున్నారు ప్రేక్షకులు.నితిన్ తమ్ముడు సినిమాను ఆడియన్స్ కి రీచ్ అయ్యేలా ప్రమోషన్స్ ప్లానింగ్ కూడా చేయబోతున్నారట. నితిన్ ఈమధ్య అసలేమాత్రం ఫాం లో లేకపోయినా తమ్ముడు మాత్రం కచ్చితంగా టార్గెట్ రీచ్ అవుతుందని చెబుతున్నారు. సినిమాలో ఎమోషన్, యాక్షన్ ఆడియన్స్ కి కావాల్సినంత ఎంటర్టైన్మెంట్ కూడా ఉంటాయని అంటున్నారు. ఐతే త్వరలో సినిమా నుంచి టీజర్ రాబోతుందని తెలుస్తుంది. ఆ టీజర్ తోనే తమ్ముడు మీద ఒక హైప్ తీసుకురావాలని చూస్తున్నారు.నితిన్ తమ్ముడు సినిమా తర్వాత బలగం వేణుతో ఎల్లమ్మ మూవీ చేస్తున్నాడు. ఆ సినిమా కూడా సంథింగ్ స్పెషల్ గా రాబోతుంది. ఎల్లమ్మ సినిమాలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తుందని తెలుస్తుంది. తమ్ముడు సినిమా పూర్తి చేసి నితిన్ ఇక పూర్తిగా ఎల్లమ్మ కోసం టైం కేటాయించాలని చూస్తున్నాడు. తమ్ముడు తో హిట్ టాక్ ఎక్కాలని చూస్తున్న నితిన్ ఆ నెక్స్ట్ రాబోతున్న ఎల్లమ్మ తో కూడా భారీ హిట్ టార్గెట్ పెట్టుకున్నాడని తెలుస్తుంది. నితిన్ తమ్ముడు, ఎల్లమ్మ రెండు సినిమాలు కూడా దిల్ రాజు నిర్మాణంలోనే వస్తున్నాయి. దిల్ రాజు ఈ రెండు సినిమాల విషయంలో స్పెషల్ ప్లానింగ్ తో ఉన్నట్టు తెలుస్తుంది

## రానా నాయుడు సీజన్2 ట్రైలర్..
# మేకర్స్ జాగ్రత్త పడ్డట్టే ఉన్నారు




దగ్గుబాటి వెంకటేష్, రానా ప్రధాన పాత్రల్లో రూపొందిన వెబ్ సిరీస్ రానా నాయుడు ఎంత పెద్ద సక్సెస్ అయిందో తెలిసిందే. దగ్గుబాటి వెంకటేష్, రానా ప్రధాన పాత్రల్లో రూపొందిన వెబ్ సిరీస్ రానా నాయుడు ఎంత పెద్ద సక్సెస్ అయిందో తెలిసిందే. ఈ సిరీస్ లో బోల్డ్ కంటెంట్ ఎక్కువైందనే కామెంట్స్ వినిపించినా ఆడియన్స్ మాత్రం ఈ సిరీస్ ను విపరీతంగా ఆదరించారు. దీంతో రానా నాయుడు సిరీస్ కు సీక్వెల్ గా రానా నాయుడు సీజన్2 ను తెరకెక్కించి దాన్ని రిలీజ్ కు రెడీ చేశారు. రానా నాయుడు సీజన్2 మొదటి సీజన్ ను మరిపిస్తుందని, ఈసారి యాక్షన్, డ్రామా ఎక్కువగా ఉండనుందని ఇప్పటికే వెంకటేష్ వెల్లడించాడు. రానా నాయుడు సీజన్2 జూన్ 13 నుంచి నెట్‌ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కానుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సీజన్ అందుబాటులోకి రానుండగా రీసెంట్ గా నెట్‌ఫ్లిక్స్ రానా నాయుడు సీజన్2 ట్రైలర్ ను రిలీజ్ చేసింది. మొదటి పార్ట్ లో బోల్డ్ కంటెంట్ ఎక్కువగా ఉందని విమర్శలు వచ్చిన నేపథ్యంలో రానా నాయుడు2 లో దాన్ని కాస్త తగ్గించినట్టు అనిపిస్తుంది. అంతేకాదు, తొలి సీజన్ కు మించిన వినోదం, థ్రిల్ కూడా ఈ సీజన్ లో ఉండనున్నాయని ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. నాగ నాయుడిగా వెంకటేష్ తన కుటుంబం కోసం ఎంత వరకైనా వెళ్లే వాడిగా అద్భుతమైన నటనను కనబరిచాడు. కరణ్ అన్షుమాన్, సుపర్ణ్ వర్మ, అభయ్ చోప్రా సంయుక్తంగా దర్శకత్వం వహించిన రానా నాయుడు సీజన్2 ను సుందర్ ఆరోన్, లోకోమోటివ్ గ్లోబల్ నిర్మించాయి. అర్జున్ రాంపాల్, సుర్వీన్ చావ్లా, కృతి కర్బంద, సుశాంత్ సింగ్, అభిషేక్ బెనర్జీ, డినోమోరియా ఈ సిరీస్ లో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాలో వెంకటేష్ కు కొడుకుగా రానా కనిపించనున్నాడు. ట్రైలర్ చూస్తుంటే మొదటి సీజన్ లో చేసిన పొరపాట్లను దృష్టిలో పెట్టుకుని ఈసారి టీమ్ కాస్త జాగ్రత్త పడినట్టు అనిపిస్తుంది.

## అఖండ 2' జార్జియా షెడ్యూల్ అప్‌డేట్




బాలకృష్ణ బ్యాక్ టు బ్యాక్ అఖండ, వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ సినిమాలతో పాజిటివ్ టాక్ను సొంతం చేసుకున్నాడు. బాలకృష్ణ బ్యాక్ టు బ్యాక్ అఖండ, వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ సినిమాలతో పాజిటివ్ టాక్ను సొంతం చేసుకున్నాడు. ఇందులో కొన్ని సినిమాలు థియేట్రికల్ రిలీజ్‌లో కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకోలేక పోయినా కూడా ఇతర బిజినెస్‌లు కలుపుకుని నిర్మాతలకు లాభాలు తెచ్చి పెట్టాయని, అంతే కాకుండా అభిమానులకు పూర్తి స్థాయి సంతృప్తిని అందించాయి అనడంలో సందేహం లేదు. అందుకే బాలకృష్ణ నుంచి సినిమా అనగానే అభిమానులు మరింత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం బాలకృష్ణ 'అఖండ 2' సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను దసరా కానుకగా విడుదల చేయబోతున్నారు.బోయపాటి శ్రీను దర్శకత్వంలో బాలకృష్ణ హీరోగా ఇప్పటి వరకు వచ్చిన సింహా, లెజెండ్, అఖండ సినిమాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. కనుక ఈ సినిమా సైతం మరో భారీ విజయాన్ని దక్కించుకోవడం ఖాయం అని, వీరి కాంబోకు డబుల్ హ్యాట్రిక్ దక్కడం ఖాయం అనే నమ్మకం వ్యక్తం అవుతోంది. బాలకృష్ణ ఆ మధ్య ఏపీ అసెంబ్లీ ఎన్నికల కారణంగా అఖండ 2 సినిమా ఆలస్యం అయింది. అంతే కాకుండా ఎమ్మెల్యేగా బిజీగా ఉండటం వల్ల బాలకృష్ణ షూటింగ్‌కు ఎక్కువ సమయం కేటాయించలేక పోయారు. అఖండ 2 సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. ప్రస్తుతం జార్జియా షెడ్యూల్ జరుగుతోంది. ఈనెల రెండో వారంలో అఖండ 2 సినిమాకు సంబంధించిన జార్జియా షెడ్యూల్ పూర్తి అవుతుంది. ఆ షెడ్యూల్‌తో సినిమా మెజార్టీ పార్ట్ షూటింగ్ పూర్తి అవుతుంది. బ్యాలన్స్ వర్క్‌ను ఇదే నెల చివరి వారంలో ప్రారంభించి హైదరాబాద్‌తో పాటు ఏపీలో కొన్ని చోట్ల షూటింగ్ చేస్తారు. దాంతో సినిమా మొత్తం పూర్తి అవుతుంది. చిత్ర యూనిట్ సభ్యుల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం జులై చివరి వరకు లేదా ఆగస్టు మొదటి వారంలో అఖండ 2 షూటింగ్‌కి గుమ్మడి కాయ కొట్టే అవకాశాలు ఉన్నాయి. సినిమా విడుదలను సెప్టెంబర్‌లో ప్లాన్ చేశారు కనుక రిలీజ్ విషయంలో ఎలాంటి ఇబ్బంది ఉండక పోవచ్చు. అఖండ 2 సినిమా షూటింగ్ పూర్తి అయిన వెంటనే విడుదల చేయబోతున్నారు. దసరా కానుకగా అఖండ 2 సినిమాను విడుదల చేయాలని బోయపాటి ప్రయత్నాలు చేస్తున్నాడు. చాలా నెలల క్రితమే సెప్టెంబర్ డేట్‌ను అఖండ 2 కి ఫిక్స్ చేశారు. కనుక మరే సినిమా పోటీ వచ్చినా అఖండ 2 రిలీజ్ అవుతుంది కనుక తగ్గాల్సిందే అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. అయితే ఇటీవల పవన్ కళ్యాణ్ ఓజీ సినిమాను సైతం సెప్టెంబర్‌లోనే విడుదల చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు వార్తలు వచ్చాయి. కనుక అఖండ 2, ఓజీ సినిమాల రిలీజ్ విషయంలో మేకర్స్ చర్చించే అవకాశాలు ఉన్నాయి. రెండు సినిమాలకు కనీసం వారం గ్యాప్‌తో విడుదల చేసే విధంగా ప్లాన్ చేసే అవకాశాలు ఉన్నాయి. అదే జరిగితే రెండు సినిమాలకు ఇబ్బంది ఉండదు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.



## కన్నప్ప ఫ్యూచర్ ప్లాన్స్ కూడా గట్టిగానే..

ఇక కన్నప్ప సినిమా టీజట్ లాంచ్, అమెరికాలో రోడ్‌షోలతో హైప్‌ను సృష్టించింది. 'కన్నప్ప' టీమ్ ప్రమోషన్స్‌లో ఎంతో వేగంగా దూసుకెళ్తోంది. విష్ణు మంచు నటిస్తున్న 'కన్నప్ప' సినిమా మంచి హైప్ క్రియేట్ చేసే ప్రయత్నం చేస్తోంది. ఈ పాన్-ఇండియా చిత్రం భక్త కన్నప్ప జీవిత కథ ఆధారంగా ముఖేష్ కుమార్ సింగ్ డైరెక్షన్‌లో, మోహన్ బాబు నిర్మాణంలో రూపొందుతోంది. సినిమాలో విష్ణు మంచు ప్రధాన పాత్రలో నటిస్తుండగా, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, ప్రభాస్, కాజల్ అగర్వాల్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. స్టీఫెన్ దేవస్సీ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం జూన్ 27న విడుదలకు సిద్ధమవుతోంది. ఇక కన్నప్ప సినిమా టీజట్ లాంచ్, అమెరికాలో రోడ్‌షోలతో హైప్‌ను సృష్టించింది. 'కన్నప్ప' టీమ్ ప్రమోషన్స్‌లో ఎంతో వేగంగా దూసుకెళ్తోంది. భారీ స్కేల్‌లో షూటింగ్‌ను న్యూజిలాండ్, హైదరాబాద్‌లో చిత్రీకరించిన విషయం తెలిసిందే. అక్షయ్ కుమార్ శివుడిగా, మోహన్‌లాల్ కిరాటగా, ప్రభాస్ రుద్రగా నటిస్తున్న ఈ సినిమా, భక్త కన్నప్ప శివుని పట్ల అచంచలమైన భక్తిని, త్యాగాన్ని చూపించనుంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌లు, పోస్టర్‌లు అభిమానులను ఆకర్షించాయి, ఈ సినిమా విజువల్ గ్రాండియర్‌ను వాగ్దానం చేస్తున్నాయి. ఇక 'కన్నప్ప' ప్రమోషన్స్‌లో భాగంగా ఇండోర్‌లో భారీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరగనుంది. అలాగే అక్షయ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు.